RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers



హైదరాబాద్ 30 జూన్ 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:27

## మూసి పునరుజ్జీవ ప్రాజెక్ట్

### తెలంగాణ భవిష్యత్తుకు బలమైన పునాది

**అభివృద్ధి--మానవీయత రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతాం**

**భూ సేకరణ, పునరావాసంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమీక్ష**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసి పునరుజ్జీవ ప్రాజెక్ట్ తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధికి, హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చే చారిత్రాత్మక ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మూసి నది పునరుజ్జీవంతో నగరానికి కొత్త జీవం పోసేలా, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోందన్నారు.

ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ, పునరావాసం తదితర అంశాలపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రిగారు సోమవారం ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేశ్ కుమార్, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఎండీ ఈ.వి. నర్సింహారెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మూసి నదిని పునరుజ్జీవింపజేసి, దాన్ని పర్యాటకం, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి కేంద్రంగా మార్చాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదని, ఇది భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన, పర్యావరణహితమైన జీవన వాతావరణాన్ని అందించే సంకల్పమని వివరించారు.

మూసి నది కాలుష్యంతో ఎన్నో దశాబ్దాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వరదల సమయంలో పరివాహక ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుందని తెలిపారు. వరద నియంత్రణ, నీటి శుద్ధి, పచ్చదనం పెంపు, రోడ్లు, పార్కులు, వాక్‌వేలు, వినోద కేంద్రాలు ఏర్పాటు ద్వారా మూసి పరివాహక ప్రాంతాలను సరికొత్త జీవన కేంద్రాలుగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్టుగా మూసి ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదని, ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోందని గుర్తు చేశారు. అభివృద్ధి కార్యక్రమాల పేరుతో పేదల జీవితాలు దెబ్బతినకుండా ప్రతి నిర్ణయం మానవీయ కోణంలోనే తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రతిష్టాత్మకమైన ఈ ప్రాజెక్టులో భూ సేకరణ ప్రక్రియలో ప్రజా కోణంలో ఆలోచించి మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలని అధికారులకు సూచించారు. ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని ఇందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించి తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు.

భూములు కోల్పోయే వారికి చట్టబద్ధమైన పరిహారం, అవసరమైన పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం ఎటువంటి రాజీ పడబోదని మంత్రి స్పష్టం చేశారు.

## రాజ్యసభ ప్రతిపక్ష నేతగా మల్లికార్జున ఖర్గే



న్యూ డిల్లి జూన్29 ; రాజ్యసభకు తిరిగి ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రతిపక్ష నేతగా మళ్లీ గుర్తింపు పొందారు. ఆయన పదవీకాలం ఈనెల 25తో ముగియనుండగా ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో తిరిగి ఎన్నికయ్యారు. దీంతో రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్ ఖర్గేను ప్రతిపక్ష నేతగా గుర్తించారు. ఈనెల 26నుంచి ప్రతిపక్ష నేతగా ఆయన నియామకం అమల్లోకి వస్తుందని రాజ్యసభ సెక్రటరీ జనరల్ రాజ





మోదీ బులెటిన్ విడుదల చేశారు.అంతకుముందు రాజ్యసభ ఛైర్మన్ ఛాంబర్?లో సోమవారం మల్లికార్జున ఖర్గే ప్రమాణం చేశారు. ఖర్గే చేత రాజ్యసభ ఛైర్మన్ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఖర్గే తన చేతిలో రాజ్యాంగ ప్రతిని పట్టుకుని హిందీలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. రాజ్యసభ సభ్యుడిగా మరోసారి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం, ప్రతిపక్ష నాయకుడిగా తన సేవలను కొనసాగిస్తానని ఖర్గే అన్నారు. రాజ్యసభకు తన పునఃనియమించడాన్ని, ప్రతిపక్ష నాయకుడిగా తనను కొనసాగించడాన్ని అపారమైన గర్వకారణంగా అభివర్ణించారు. అటు అధికారులు, పార్టీ నాయకత్వం, రాజకీయ సహచరులు అందించిన మద్దతుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మూడు నెలల్లో ఎన్నికలు రావొచ్చు..

### డీఎంకే శ్రేణులకు స్టాలిన్ పిలుపు

తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉందని డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ అన్నారు. మరో ఐదేళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేదని, మూడు నెలలు లేదా ఆరు నెలల్లో ఎన్నికలు రావొచ్చని పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి బెంజమిన్‌తో పాటు పలువురు ఏఐఏడీఎంకే నేతలు, కార్యకర్తలు డీఎంకేలో చేరారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వానికి సొంతంగా మెజారిటీ లేదన్నారు. 118 సీట్ల మెజారిటీ అవసరం కాగా ఆ పార్టీకి 108 స్థానాలే వచ్చాయని గుర్తు చేశారు.

ప్రస్తుతం ప్రభుత్వం ఇతర పార్టీల మద్దతుతోనే కొనసాగుతోందన్నారు. ఇటీవల వరకు డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతోనే ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. అలాంటి ప్రభుత్వం ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేమన్నారు. ఎప్పుడు కూలిపోతుందో తెలియదని వ్యాఖ్యానించారు.

అందుకే పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని స్టాలిన్ సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కాకుండా, ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కోరారు. డీఎంకేను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

టీవీకే ప్రభుత్వంపై కూడా స్టాలిన్ విమర్శలు గుప్పించారు. గత నెల రోజులుగా రాష్ట్రంలో అభివృద్ధి మందగించిందన్నారు. పెట్టుబడిదారులు ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారని ఆరోపించారు. మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాల కేసులు, దోపిడీలు, పెట్రోల్ బాంబు దాడులు, విద్యుత్ కోతలు పెరిగాయని విమర్శించారు.

ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ కూడా ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు తమిళనాడులో ఉన్న సుపరిపాలన ఇప్పుడు కనిపించడం లేదన్నారు. ప్రజలు విద్యుత్, తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పాలన కంటే ప్రచారంపైనే ఎక్కువ దృష్టి పెడుతోందని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు సభలా కాకుండా సినిమా షూటింగ్‌లా మారిపోయాయని ఎద్దేవా చేశారు.

## తెలంగాణ-కొరియా మధ్య పర్యాటక, సాంస్కృతిక సహకారానికి మరింత ఊతం

**అక్టోబర్ 25న హైదరాబాద్‌లో తెలంగాణ-కొరియా సాంస్కృతిక మహోత్సవం నిర్వహణపై చర్చ**

**తెలంగాణ, కొరియా సంస్కృతుల వైభవాన్ని ప్రతిబింబించే ప్రత్యేక వేదికగా నిలవనున్న హైదరాబాద్**

**భారత్‌లో కే-డ్రామాల ఆదరణతో సాంస్కృతిక అనుబంధం మరింత బలోపేతం**

**ప్రజల మధ్య సంబంధాలు, కళా-సాంస్కృతిక భాగస్వామ్యానికి ప్రాధాన్యం: మంత్రి జూపల్లి**

ఈ ఏడాది అక్టోబర్ 25న హైదరాబాద్‌లో తెలంగాణ-కొరియా సాంస్కృతిక మహోత్సవం నిర్వహించాలని తెలంగాణ - కొరియన్ కల్చరల్ సెంటర్ లు సంయుక్తంగా సూత్రప్రాయ అంగీకారానికి వచ్చాయి. తెలంగాణ-కొరియా మధ్య పర్యాటక, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించేందుకు ఇరు పక్షాలు చర్చించాయి.

భారత్‌లోని కొరియన్ కల్చరల్ సెంటర్ (KCCI) డైరెక్టర్, భారతదేశంలోని కొరియా రాయబార కార్యాలయం కల్చర్ అండ్ ప్రెస్ కౌన్సిలర్ హ్వాంగ్ ఇల్యాంగ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసింది.



ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ గొప్ప చారిత్రక వారసత్వం, వైవిధ్యభరితమైన సంస్కృతి, సంప్రదాయ కళారూపాలు, ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలతో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ప్రతిపాదిత తెలంగాణ-కొరియా సాంస్కృతిక మహోత్సవం ద్వారా ఇరు ప్రాంతాల కళలు, సంగీతం, నృత్యం, వంటకాలు, సంప్రదాయాలను ఒకే వేదికపై ఆవిష్కరించే అవకాశం లభిస్తుందని, పర్యాటకాభివృద్ధితో పాటు ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత పెరుగుతాయని తెలిపారు.భారత్‌లో, ముఖ్యంగా యువతలో కొరియన్ కే-డ్రామాలు, కొరియన్ వినోద కార్యక్రమాలకు ఓటీటీ వేదికల ద్వారా విశేష ఆదరణ లభిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సాంస్కృతిక అనుబంధం తెలంగాణ-కొరియా మధ్య పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించడంతో పాటు కళలు, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, సృజనాత్మక భాగస్వామ్యాలకు కొత్త అవకాశాలను కల్పిస్తుందని అన్నారు.పర్యాటకం, సంస్కృతి, వారసత్వ పరిరక్షణ, సృజనాత్మక పరిశ్రమల రంగాల్లో కొరియాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, వారసత్వ పరిరక్షణ, పర్యాటక ప్రోత్సాహం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

ఈ సమావేశంలో కిమ్ కాంగ్‌హున్ (హెడ్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, KCCI), ఇమ్ హ్యిజే (హెడ్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్, KCCI), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కొరియా కాన్సుల్ జనరల్ సురేష్ చుక్కపల్లి పాల్గొన్నారు.

## తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్తోనే అభివృద్ధి సాధ్యం

### బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్



హైద్రాబాద్ జూన్29 : తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్తోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని సంపూర్ణ విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోని యువత రాజకీయాల్లోకి రావాలన్న ఆయన వచ్చాక ఏం చేస్తారో ఓ స్పష్టత ఉండాలని సూచించారు. గతంలో మానవ హక్కుల గురించి ప్రజలకు అంతగా తెలిసేది కాదన్న నితిన్ సోషల్ మీడియా వచ్చాక ప్రజల్లో చైతన్యం పెరిగిందన్నారు. హక్కులు, విధుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లాలోని ఘట్ కేసర్ వీబీఐటీ క్యాంపస్లో బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లేవ్లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంక్లేవ్లో నల్సార్, ఐఎస్బీ, హెచ్సీయూ, కేయూ, ఓయూ, ఐఐటీ, ఐఐఐటీ, ఎన్ఐటీ, ఇఫ్లూ, బిట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాబలం

30 జూన్ 2026 మంగళవారం

# పరిశీలనలోబియ్యం ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

**తెలంగాణను ప్రపంచ బియ్యం ఎగుమతి కేంద్రంగా తీర్చిదిద్దుతాం**

**బియ్యానికి విలువ జోడిస్తే రైతులకు, రైస్ మిల్లర్లకు రెట్టింపు లాభాలు**

**ఫోర్టిఫైడ్ రైస్ వంటి వినూత్న ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్లను లక్ష్యంగా చేసుకోవాలి**

**-- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**







తెలంగాణలో బియ్యం ఎగుమతులను భారీ స్థాయిలో ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలను పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయి బియ్యం ఎగుమతి కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లోనీ ఓ ప్రైవేట్ హోటల్ లో కేసీపీ న్యూట్రీ సంస్థ రూపొందించిన మల్టీ విటమిన్ రైస్ ఉత్పత్తులను సోమవారం ప్రారంభించారు.

అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ

ప్రస్తుతం రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న బియ్యానికి దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ మార్కెట్లలోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

"ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది గానీ ఎగుమతుల కోసం కాదని, అందుకే తెలంగాణ ప్రభుత్వం కొత్త విధానంతో ముందుకు వెళ్లి బియ్యం ఎగుమతులను ప్రోత్సహించే దిశగా చర్యలు చేపడుతోంది" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

రాష్ట్ర రైతులు, రైస్ మిల్లర్ల ప్రయోజనాల కోసం దేశీయ మార్కెట్లతో పాటు విదేశీ మార్కెట్లను కూడా లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఎగుమతులు చేపట్టే పరిశ్రమలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అవసరమైన అనుమతులను సైతం వేగంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ

తెలంగాణ వ్యవసాయ రంగం సాధించిన ప్రగతిని వివరిస్తూ మంత్రి మాట్లాడుతూ, ఈ ఏడాది యాసంగి సీజన్‌లోనే రాష్ట్ర ప్రభుత్వం 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, అదే సమయంలో భౌగోళికంగా పెద్ద రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 25 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు మాత్రమే జరిగిందని పేర్కొన్నారు.

"ఇది తెలంగాణ వ్యవసాయ సామర్థ్యానికి, రైతుల శ్రమకు, మా ప్రభుత్వ రైతు అనుకూల విధానాలకు నిదర్శనం" అని ఆయన అన్నారు.

యాసంగి ధాన్యం కొనుగోలు కోసం రైతుల బ్యాంకు ఖాతాల్లోకి ఇప్పటికే రూ.19,303 కోట్లను నేరుగా జమ చేసినట్లు వెల్లడించారు. పారదర్శకతతో, వేగవంతంగా రైతులకు చెల్లింపులు జరిపిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు.

వానాకాలం, యాసంగి సీజన్లను కలిపి చూస్తే రాష్ట్రంలో బియ్యం ఉత్పత్తి 300 లక్షల మెట్రిక్ టన్నులు (300 ఎల్ఎంటీలు) దాటిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల వినియోగం సంవత్సరానికి కేవలం 36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉండటంతో తెలంగాణ ఇప్పుడు మిగులు బియ్యం ఉత్పత్తి రాష్ట్రంగా ఎదిగిందని పేర్కొన్నారు.

విలువ జోడింపే భవిష్యత్తు

రైస్ పరిశ్రమ ఆధునిక సాంకేతికతను స్వీకరించాలని మంత్రి పిలుపునిచ్చారు. మల్టీ విటమిన్ రైస్ వంటి విలువ ఆధారిత ఉత్పత్తులు ప్రజల ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లలోనూ మంచి ఆదరణ పొందే అవకాశముందని చెప్పారు.

"తెలంగాణలో మాత్రమే విక్రయాలపై ఆధారపడకుండా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లను లక్ష్యంగా చేసుకోవాలి. రాష్ట్ర ఉత్పత్తులు ఇతర రాష్ట్రాలు, విదేశీ మార్కెట్లకు చేరేలా ప్రభుత్వం అవసరమైన ప్రతి సహాయాన్ని అందిస్తుంది" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

సాగునీటి విప్లవమే వ్యవసాయ విజయానికి పునాది

తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణ, సాగునీటి విస్తరణ, రైతులకు నిరంతర నీటి లభ్యత కల్పించడం వల్లే రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు. సాగునీటి రంగంలో ప్రభుత్వం చేపట్టిన భారీ పెట్టుబడుల ఫలితంగానే తెలంగాణ దేశంలో అగ్రగామి ధాన్య ఉత్పత్తి రాష్ట్రంగా అవతరించిందని ఆయన పేర్కొన్నారు.

రైతుల ఆదాయం పెరగడం, రైస్ మిల్లింగ్ పరిశ్రమ బలోపేతం కావడం, బియ్యం ఎగుమతుల ద్వారా తెలంగాణకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఆర్థిక నేరాలకు అంతం ఎప్పుడు

దేశవ్యాప్తంగా ఏడాదికి లక్షల మంది సైబర్? నేరగాళ్ల మాయాజాలంలో చిక్కుతుంటే, హైదరాబాద్? కమిషనరేట్? పరిధిలోనే 30వేల ఫిర్యాదులు నమోదవుతున్నాయి. రోజూ సగటున రూ.కోటి నేరగాళ్ల పరం అవుతుండటమే కాదు. ఆ సొమ్ము సరిహద్దులు దాటిపోతుండటం దేశ ఆర్థిక భద్రతకు సవాలుగా నిలుస్తోంది. ఈ డబ్బులు డ్రగ్స్? అక్రమ రవాణా, ఉగ్రవాదం వంటి కార్యకలాపాలకు ఇంధనంగా మారుతుండటం జాతీయ భద్రతకు పెను ముప్పుగా పరిణమిస్తోంది. మరోవైపు ఈ అధిక క్రైమ్?రేట్?లో చాలా మంది చదువుకున్న యువకులే సైబర్? నేరాల బారినపడుతున్నారు. ఎంత అవగాహన కల్పించనప్పటికీ ఇంకా సైబర్? నేరాల బారినపడుతూనే ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోజు సుమారు 2400 మంది 1930 నంబరును సంప్రదిస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.. పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి సంబంధించి డీజీపీ సీవీ ఆనంద్? ఇటీవల రాష్ట్రంలోని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు, ఎస్?హెచ్?ఓలతో వీడియో కాన్ఫరెన్స్? నిర్వహించారు.రోజుకు సగటున 108 ఆర్థిక నేరాలు నమోదవుతున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) 2024 గణాంకాలు చెబుతున్నాయి.దేశవ్యాప్తంగా నమోదవుతున్న వాటిలో 18 శాతం తెలంగాణలోనే నమోదవుతున్నట్లు ఈ నివేదికలో తేలింది.మిగిలిన రాష్ట్రాల కంటే తెలంగాణలో అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహిస్తున్న కారణంగా పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులు ఎక్కువగా ఉండటం దీనికి ఓ కారణంగా చెప్పవచ్చని ఎండ్ నౌ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనిల్ రాచమల్ల బీబీసీతో చెప్పారు.ప్రజల్లో ఉన్న 'ఆశ'ను నేరగాళ్లు క్యాష్ చేసుకుంటూ.. ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని పోలీసులు చెబుతున్నారు.ఇందులో ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణలో అత్యధికంగా 39,127 ఆర్థిక నేరాలు రికార్డ్ అయ్యాయి.తెలంగాణలో అత్యధికంగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్లలోనే ఎక్కువగా ఆర్థిక నేరాలు రిపోర్ట్ అవుతున్నట్లు చెబుతున్నారు పోలీసులు."మోసపోయిన మొత్తం రూ.2 కోట్లకు పైబడి ఉంటేనే ఆర్థిక నేరాల విభాగం వద్ద రిపోర్ట్ అవుతున్నాయి. సైబరాబాద్‌లో రూ.3 కోట్లకు పైబడిన కేసులు రిపోర్ట్ అవుతుంటాయి. అంతకన్నా తక్కువ మొత్తంలో ఉంటే, అలాంటి నేరాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు రిఫర్ చేస్తున్నాం" అని మనోహర్ చెప్పారు.ప్రజల్లో పెట్టుబడుల నుంచి రాబడిపై అత్యాశ పెరిగిపోయి ఈ తరహా మోసాలకు అవకాశం ఏర్పడుతోందని ఆయన చెప్పారు.హైదరాబాద్ పరిధిలో రూ.75 లక్షలకు మించిన మోసాల్లో ఆర్థిక నేరాల విభాగం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారుఆర్థిక నేరాల్లో ఎక్కువగా ఫోర్జరీ, చీటింగ్, ఫ్రాడ్ కేసులే రిపోర్ట్ అవుతున్నట్లు ఎన్సీఆర్బీ నివేదిక చెబుతోంది."మా వద్దకు వస్తున్న చాలా కేసుల్లో.. ముందుగా బాధితులు కొంతమొత్తం పెట్టుబడి పెడుతున్నారు. దానిపై ఎంతో కొంత లాభం గడిస్తున్నారు. తర్వాత ఇంకొంత పెట్టుబడి పెడుతున్నారు. దానికీ లాభం వస్తోంది.మోసగాళ్లు అలా వారిని నమ్మించిన తర్వాత ఒకేసారి పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టమని చెబుతున్నారు. పెట్టిన వెంటనే నిందితులు బోర్డు తిప్పేయడం లేదా డబ్బుతో ఉడాయించడం జరుగుతోంది. అప్పుడు మోసపోయామని బాధితులు గ్రహిస్తున్నారు.పెట్టుబడికి తగ్గట్టుగా కాకుండా ఎక్కువగా లాభాలు ఇస్తున్నారంటేనే అనుమానించి, డబ్బులు పెట్టకపోతే మోసపోకుండా ఉండేందుకు వీలుంటుంది" అని ఒక పోలీసు అధికారి చెప్పారు.దేశవ్యాప్తంగా నమోదైన ఆర్థిక నేరాల్లో 1,92,382 నేరాలు ఈ మూడు కేటగిరీల్లోనే ఉన్నాయి. తెలంగాణ విషయానికి వస్తే 38,312 నేరాలు ఈ కేటగిరీలోనే నమోదయ్యాయి.ఇందులో రియల్ ఎస్టేట్ మోసాలు ఎక్కువగా రిపోర్ట్ అవుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు.ప్రీ-లాంచ్ ఆఫర్ల పేరుతో ముందుగానే డబ్బులు కట్టించుకుని, తిరిగి సమయానికి ఫ్లాట్లు అప్పగించకపోవడంతో బాధితులు తాము మోసపోయామని గుర్తించి పోలీసులను ఆశ్రయిస్తున్నారు"ఆర్థిక, సైబర్ నేరాల విషయంలో అవగాహన బాగా పెరిగింది. కేసుల నమోదుకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటవుతున్నాయి. దానివల్ల ప్రజలు కూడా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తున్నారు" అని చెప్పారు అనిల్ రాచమల్ల.ఆర్థిక నేరాల్లో ఛార్జి షీట్ రేటు మాత్రం చాలా తక్కువగా ఉంటోంది. 2024లో ఛార్జి షీటు రేటు 39.8 శాతంగా ఉంది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా ఛార్జి షీటు రేటు 53.3 శాతంగా ఉంది."ఈ కేసుల విషయంలో సమగ్ర దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. వందల సంఖ్యలో బ్యాంకు ఖాతాలు పరిశీలించాల్సి ఉంటుంది. దర్యాప్తు విషయంలో ఆర్థికంగా అనేక విషయాలను జల్లెడ పట్టాలి. బాధితులు కూడా ఒక్కరు కాకుండా ఒకే కేసులో ఎక్కువ మంది ఉంటారు. దానివల్ల ఛార్జి షీటు విషయంలో ఆలస్యమవుతోంది" అని ఓ పోలీసు అధికారి అన్నారు. : ఇళ్లలో పని మనుషులుగా చేరి నేరాలకు పాల్పడుతున్న కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి వారి వివరాలన్నీ సేకరించి భద్రపరచాలని డీజీపీ సీవీ ఆనంద్? పోలీసులను ఆదేశించారు. సీఐడీ విభాగం బలోపేతం, భవిష్యత్? కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. వచ్చే అక్టోబరులో మహిళా పోలీసు కాన్ఫరెన్స్?, నవంబరులో పోలీస్? రీట్రీట్? నిర్వహించాలని నిర్ణయించారు. శాంతిభద్రతలు, క్షేత్రస్థాయి విధుల్లో మహిళా పోలీసులకు మరిన్ని అవకాశాలు కల్పించాలని డీజీపీ సూచించారు.

# హరీష్ రావుకు మెంటల్ బ్యాలెన్స్ తప్పింది

**ప్రజలు ఐదేళ్లకు తీర్పునిచ్చారు- ఎందుకు అసెంబ్లీని రద్దు చేయాలి**

**ప్రతి ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు శిక్ష వేస్తూనే ఉన్నారు**

**బిజేపీది ఆశకాదు.. అత్యాశ**

**రైతు భరోసా నిధులు వారంరోజుల్లో జమచేస్తాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్:- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతున్న తీరుచూస్తుంటే ఆయనకు మెంటల్ బ్యాలెన్స్ తప్పిందనే అనుమానం కలుగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మంత్రిమాట్లాడుతూ దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేయాలన్న హరీష్ రావు వ్యాఖ్యలపై పై విధంగా స్పందించారు.

తెలంగాణ ప్రజానీకం మాకు ఐదేళ్లకు అధికారమిచ్చారు. రెండున్నరేళ్లకే ఎందుకు అసెంబ్లీని రద్దు చేస్తాం. ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. గడచిన రెండున్నర సంవత్సరాలలో జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ ప్రజల తీర్పు ఏవిధంగా ఉందో హరీష్‌రావుకు తెలుసు. ఇప్పుడు కొత్తగా వచ్చే తీర్పు ఏముంది? రెండుకాళ్లు లేనివాడు చూసుకుందాం రా.. అని సవాలు విసిరినట్లే బిఆర్ఎస్ నాయకుల సవాళ్లు ఉంటున్నాయి.

ఈ ప్రభుత్వం చేసే మంచిపనులను జీర్ణించుకోలేక భవిష్యత్తులో అధికారం దక్కదనే ఆవేశం, ఆక్రోశంతో కేటీఆర్ ఉక్రోషాన్ని వెళ్లగక్కుతున్నారు. నా నియోజకవర్గం పాలేరులో కేటీఆర్ విమర్శలు ఇదే కోవలోకి వస్తాయి. బిఆర్ఎస్ నాయకులు చేసే చిల్లర విమర్శలకు ప్రతిసారీ స్పందించను. ఎప్పుడో ఒకసారి కచ్చితంగా కర్ర కాల్చి వాత పెడతా. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తేనే బాంబులు పేలినట్టుకాదు. ప్రజలు ఛీ కొట్టినా బాంబులు పడ్డట్టే. ఏ వ్యక్తిమీదా వ్యక్తిగత కక్షపూరితమైన చర్యలు తీసుకోవాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. తప్పుచేసిన వాళ్ళను జైలులో వేస్తేనే శిక్షించినట్లు కాదు. ప్రతి ఎన్నికల్లో వాళ్లను ఓడించి ప్రజలు శిక్షిస్తూనే ఉన్నారు. తమిళనాడు లాంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో తీసుకురాం.

అధికారంలోకి వస్తామని బిజేపీ పగటికలలు కంటోంది. ఆశ ఉండడంలో తప్పులేదు కానీ ఆ పార్టీ అత్యాశకు పోతోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కనీసం డిపాజిట్ రాని పార్టీ అధికారం గురించి ఆశ పడుతోంది. బిజేపీ, బిఆర్ఎస్ ఒకే తాను ముక్కలు. కాళేశ్వరం అవినీతి, థర్మల్ పవర్ ప్లాంట్ అక్రమాలపై సిబిఐ విచారణ చేయాలని అడిగితే బిజేపీ ఇప్పటివరకు స్పందించలేదు.

ఈ సారి రైతు భరోసా నిధులను అనుకున్నదానికంటే రెండు మూడు రోజుల ముందే వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో జమచేస్తాం. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటివరకు 18 నియోజకవర్గాలలో 23 స్థలాలను గుర్తించడం జరిగింది.

కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదు. భూముల ధరల సవరణలు ఎక్కడైనా పొరపాటుగా ఎక్కువ ధర నిర్ణయిస్తే సరిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. తాండూరులో ఇదే విధంగా జరిగితే సరిదిద్దడం జరిగింది. అని మంత్రి పొంగులేటి అన్నారు.

## రాజకీయాలకు గుడ్ బై...

కడప, జూన్ 29,కడప జిల్లాలో రాజకీయాలు మారుతున్నాయి. ముఖ్యంగా కూటమి దూకుడుగా ముందుకు సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. గత ఎన్నికల్లో ఎదురైన ఓటమిని తట్టుకొని మళ్లీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేసే క్రమంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో వివాదం సద్దుమణగడం లేదు. రోజురోజుకు ఆ సమస్య పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి జగన్మోహన్ రెడ్డికి తేల్చేసినట్లు ప్రచారం నడుస్తోంది.

కడప జిల్లాలో 1978లో తొలిసారిగా అసెంబ్లీకి పోటీ చేశారు రాజశేఖర్ రెడ్డి. అలా గెలిచిన రాజశేఖర్ రెడ్డి మంత్రిగా కూడా బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచి రాజశేఖర్ రెడ్డి కుటుంబ హవా కడప జిల్లాలో కొనసాగుతూ వస్తోంది. రాజశేఖర్ రెడ్డి ది ఉమ్మడి కుటుంబం. ఈ పరిస్థితుల్లో రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో ఒకవైపు రాణిస్తుంటే.. కడప జిల్లా బాధ్యతలు వైయస్ వివేకానంద రెడ్డి చూసేవారు. కుటుంబంలో ఎంతోమంది ఉన్నా వివేకాకు ఛాన్స్ ఇచ్చారు రాజశేఖర్ రెడ్డి. అన్న ఆదేశాలను క్రమం తప్పకుండా పాటించేవారు వివేకానంద రెడ్డి. ఈ క్రమంలో ప్రస్తుత ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి ఉన్న రాజకీయంగా పెద్దగా ప్రాధాన్యం ఉండేది కాదు.


ఎప్పుడైతే రాజశేఖర్ రెడ్డి చనిపోయారో.. నాటి నుంచి వివేకానంద రెడ్డి ప్రాధాన్యత తగ్గించి.. భాస్కర్ రెడ్డి కుటుంబానికి ప్రాధాన్యం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి.2014 తర్వాత ఒక ప్రత్యేక పరిస్థితుల్లోనే వివేకానంద రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు జిల్లా పై ఉన్న పట్టు దృష్ట్యా జగన్మోహన్ రెడ్డి పార్టీలోకి తెచ్చుకున్నారు.

అయితే రాజశేఖర్ రెడ్డి మాదిరిగా వివేకానంద రెడ్డికి జగన్మోహన్ రెడ్డి పెద్దగా ప్రాధాన్యం కల్పించలేదు.

2019 ఎన్నికల్లో కడప పార్లమెంటు సీటు షర్మిలకు ఇద్దామని ప్రతిపాదించారు వివేకానంద రెడ్డి. అటు తరువాత వివేకానంద రెడ్డి హత్యకు గురి కావడం.. అది రాజకీయ లబ్ధి కోసం చేసిన హత్య అని.. అవినాష్ రెడ్డి తో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి చేయించారంటూ వివేక కుమార్తె సునీత, వైయస్ షర్మిల సైతం ఆరోపించారు.

ప్రజల్లోకి ఈ అంశం బలంగా వెళ్ళింది. అవినాష్ రెడ్డి తక్కువ ఓట్లతో మొన్నటి ఎన్నికల్లో బయటపడ్డారు.అయితే ఇప్పుడు వివేకానంద రెడ్డి హత్య కేసు మళ్లీ రీఓపెన్ అయింది.

## ఆదిలీల ఫౌండేషన్ ఆద్వర్యం లో జులై 2 న డాక్టర్స్ డే




న్యూ డిల్లి జూన్ 29; జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని , ప్రముఖ అంతర్జాతీయ సాంస్కృతిక,సామాజిక, విద్యా, సంక్షేమ సంస్థ ఆదిలీల ఫౌండేషన్ ఆద్వర్యం లోవైద్య రంగంలో ఒక మార్గదర్శకుడు, ఆధునిక ఆరోగ్య సంరక్షణ ఒ వైద్య విద్యను తీర్చిదిద్దడంలో సహాయపడిన అంకితభావం గల రాజనీతిజ్ఞుడుభారతరత్న డా. బిదాన్ చంద్ర రాయ్ గౌరవార్థం జులై 2 వ తేదీన వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆదిలీల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆదినారాయణ తెలిపారు.

మధ్యాహ్నం 3.00 నుండి సాయంత్రం 6.00 వరకు ఢిల్లీ లోని సర్ మార్క్ టల్లీ ఆడిటోరియం ఫారిన్ కరస్పాండెంట్స్ క్లబ్ ఆఫ్ సౌత్ ఏషియా ఏబీ-19, మధుర రోడ్, ఎదురుగా. భారత్ మండపం, సుప్రీం కోర్టు 'డి' గేట్, న్యూ ఢిల్లీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## దిగివస్తున్న బంగారం ధరలు

### రూ.1.20లక్షలకు దిగొచ్చని చెబుతోన్న జాతీయ మీడియా

### భారీగా పెరిగిన పాత బంగారం విక్రయాలు



హైద్రాబాద్ జూన్29 : దేశంలో బంగారం ధరలు తగ్గుతున్న నేపథ్యంలో మరింతగా పడిపోతే నష్టపోతామని ప్రజలు పాత బంగారం భారీగా అమ్మేశారు. ఇండియా బులియన్, జువెలర్స్ అసోసియేషన్స్ ప్రకారం.. ఏప్రిల్-జూన్ క్వార్టర్లో ప్రజలు 50టన్నుల బంగారాన్ని విక్రయించారు. గతేడాదితో పోలిస్తే ఇది 43% అధికం. కాగా దేశంలోని కుటుంబాల వద్ద 30వేల టన్నుల గోల్డ్ ఉన్నట్లు అంచనా. మరోవైపు త్వరలో రూ. 10గ్రా. బంగారం ధర రూ. 1.20లక్షలకు దిగొచ్చని జాతీయ మీడియా చెబుతోంది.

## బీసీల ఆత్మగౌరవ భవనాల కోసం కేటాయించిన భూములను వెంటనే సంబంధిత బీసీ కులాలకు అప్పగించాలి -- డా. వై. శివ ముదిరాజ్ మరియు బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్





హైదరాబాద్ ప్రజా బలం ప్రతినిధి, జూన్ 29: తెలంగాణలో 2018లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కోకాపేట్, ఉప్పల్ భగాయత్ ప్రాంతాల్లో వివిధ బీసీ కులాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం కేటాయించిన భూములను వెంటనే ఆయా కులాలకు అప్పగించాలని, ఆ భూములను అక్రమ కట్టడాలు, లీజులు లేదా ఇతర ప్రయోజనాలకు వినియోగించకుండా ప్రభుత్వం రక్షించాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్క్ వద్ద డాక్టర్ వై. శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు బీసీ సంఘాల నాయకులు పాల్గొని ప్రభుత్వాన్ని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

వక్తలు మాట్లాడుతూ, బీసీల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిర్మించాల్సిన భవనాలు ఇప్పటికీ అమలుకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. కేటాయించిన భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర అవసరాలకు మళ్లించకుండా, ఆయా కుల సంఘాలకు అధికారికంగా అప్పగించి ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బీసీ కులాలకు కేటాయించిన భూములను బీసీ కుల సంఘాలకు తక్షణమే అప్పగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫీజు రీయింబర్స్మెంట్ రిలీజ్ చేసి విద్యార్థుల సర్టిఫికెట్స్ సమస్యలను తీర్చాలని అన్నారు. బీసీల కేటాయించిన భూముల్లో బీసీ విద్యార్థుల అవసరాలకు తగిన విధంగా భవనాలు నిర్మించాలని అన్నారు.

అలాగే ఆ భవనాల్లో బీసీ విద్యార్థుల సంక్షేమం, పోటీ పరీక్షల శిక్షణ,గ్రంథాలయాలు, హాస్టళ్లు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, ఉపాధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. బీసీల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి ఈ భవనాలు కేంద్రాలుగా మారేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు కొంటు ముకుందం, బీసీ ఐక్యవేదిక మరియు మేదరి మహేంద్ర సంఘం యువజన అధ్యక్షులు కొంటు సుమన్, బీసీ ఐక్యవేదిక ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్, బీసీ ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, యాదవ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గంగుల మధు యాదవ్, మల్లేష్ యాదవ్, మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర కన్వీనర్ ఉగ్గె శ్రీనివాస్ పటేల్, శ్రీకాంత్ పటేల్, సోమేష్ పటేల్, పత్తి అనిల్ పటేల్, అమర శ్యామ్ పటేల్, తోట పటేల్, యాదగిరి పటేల్, కురుమ మహేష్, వడ్డెర యాదయ్య, సురేష్ గౌడ్, విజయ్ శాలివాహన, సంధ రాము ముదిరాజ్, కావ్యా ముదిరాజ్, ఎనిగల మహేష్ ముదిరాజ్, అంజి ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ప్రధానడిమాండ్లు: కోకాపేట్, ఉప్పల్ భగాయత్‌లో బీసీలకు కేటాయించిన భూములను వెంటనే సంబంధిత కుల సంఘాలకు అప్పగించాలి.

లి కేటాయించిన భూములను అక్రమ నిర్మాణాలు, లీజులు లేదా ఇతర అవసరాలకు మళ్లించకుండా ప్రభుత్వం రక్షించాలి. బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి తక్షణమే నిధులు విడుదల చేయాలి. బీసీ విద్యార్థుల సంక్షేమం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కోసం ఈ భవనాలను అభివృద్ధిబీ కేంద్రాలుగా తీర్చిదిద్దాలి.

లి బీసీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి సామాజిక న్యాయం చేయాలి.

## తులం బంగారం ఎప్పుడు ఇస్తారు...

## ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని గుర్తు చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు,అదేవిధంగా ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు,వృద్ధులకు ప్రస్తుతం ఉన్న పెన్షన్‌ను రూ. 2 వేల నుంచి రూ. 4 వేల వరకు పెంచుతామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు,మహిళలకు అందిస్తామని చెప్పిన స్కూటీల కోసం మహిళలు ఆశగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. ఎన్నికల హామీలన్నింటినీ వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటారా... లేక హామీలే మిగిలిపోతాయా?"...అన్నారు,అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది,ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు,ఇంకా ఒక్క సంవత్సరం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది గత ప్రభుత్వం మీద ఇంకా ఎన్ని ఈరోజులు ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతారు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారికి ఇచ్చిన హామీలు గుర్తు చేస్తున్నాం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో కొంత ఆలస్యం జరిగిందని, ఇకపై అలాంటి పరిస్థితి రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

## బీఎల్‌వో లే స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బీఎల్‌వోలు పంపిణీ చేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను ప్రతి ఓటరు పూర్తిగా నింపి తిరిగి సమర్పిస్తేనే వారి పేరు ముసాయిదా ఓటరు జాబితాలో నమోదు అవుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు,సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులు, సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతి,ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ,సేకరణ తదితర అంశాలపై సమీక్షించారు,రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు,బీఎల్‌వోలే స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని,ఈ బాధ్యతలను ఇతరులకు అప్పగించడం లేదా వారి ద్వారా సర్వే నిర్వహించడం అనుమతించబోదని స్పష్టం చేశారు,సూపర్ వైజర్లు తమ పరిధిలోని గ్రామాలు పట్టణాల్లో నిరంతరం పర్యటిస్తూ బీఎల్‌వోల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు,ఓటర్లకు సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన 1950 ఓటర్ హెల్ప్‌లైన్, కలెక్టరేట్, ఈఆర్వో కార్యాలయాల్లోని హెల్ప్‌డెస్క్‌ల వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.

ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదురైతే ప్రజలు హెల్ప్‌లైన్, హెల్ప్‌డెస్క్‌ల సేవలను వినియోగించు కోవాలని సూచించారు,విధుల నిర్వహణ సమయంలో బీఎల్‌వోలు ఎన్నికల సంఘం అందజేసిన టీ-షర్ట్, క్యాప్, ఐడీ కార్డు, బ్యాగ్‌ను తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. దీంతో ప్రజలు వారిని సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదగా సహనంతో వ్యవహరించాలని బీఎల్‌వోలకు సూచించారు,ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, ఓటరు అవగాహన కార్యక్రమాలు, క్షేత్రస్థాయి అధికారుల పర్యటనలు, ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు,కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 55 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందన్నారు. జిల్లాలో వంద శాతం ఫారాలు పంపిణీ చేసి, పూర్తిగా నింపిన ఫారాలను సేకరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు,ఓటరు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంతో పాటు ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నామని చెప్పారు,ఎన్యూమరేషన్ ఫారాలు నింపడంలో ప్రజలకు అవసరమైన సహాయం అందించేలా బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు,ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, ఆర్డీఓలు రాజేందర్, రమేష్, వెంకటేశం, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 29:ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ మాలతి తో కలిసి అదనపు కలెక్టరు (95) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీబీజీ రామ్‌జీ చట్టాన్ని ఉపసంహరించాలి

# ఉన్నతస్థాయి సమావేశంలో తేల్చిచెప్పిన మంత్రి సీతక్క

**వీబీజీ రామ్‌జీ చట్టంపై తెలంగాణ అభ్యంతరాలు వివరించిన మంత్రి సీతక్క**

**రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే నిబంధనలను సవరించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం**

**క్యాబినెట్ నిర్ణయం అనంతరమే కొత్త చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయాలా వద్దా అన్న అంశంపై తెలంగాణ తుది నిర్ణయం**

**పీఎం ఆవాస్, పీఎంజీఎస్‌వై, అటవీ అనుమతులు, పెండింగ్ నిధులపై కేంద్ర దృష్టికి కీలక అంశాలు**



న్యూఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులు, ఉన్నతాధికారుల సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం తరఫున గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వీబీజీ రామ్‌జీ చట్టం అమలుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలను మంత్రి సీతక్క వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు రాష్ట్ర ప్రభుత్వ తరఫున వినతిపత్రాన్ని అందజేశారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి సీతక్క మాట్లాడుతూ, కొత్త చట్టంలో రాష్ట్రాలపై అధిక ఆర్థిక భారం మోపే నిబంధనలు ఉన్నాయని, వాటిపై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన అభ్యంతరాలు వ్యక్తం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ ఇప్పటికే రెండుసార్లు సమావేశమై అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిందని తెలిపారు. సబ్ కమిటీ నివేదిక ఆధారంగా జూలై 2న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

గతంలో ఉపాధి హామీ పథకం కింద కూలీల వేతన భారం 100 శాతం కేంద్ర ప్రభుత్వమే భరించేదని, మెటీరియల్ కాంపోనెంట్‌లో కూడా కేంద్రం 75 శాతం వాటా కల్పించేదని గుర్తు చేశారు. కొత్త విధానంలో 60:40 నిష్పత్తి అమలు చేయడం వల్ల రాష్ట్రాలపై వేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర వాటా కొన్ని వందల కోట్ల రూపాయల పరిధిలో ఉండగా, కొత్త విధానంలో తెలంగాణ వాటా సుమారు రూ.2,000 కోట్ల వరకు పెరిగే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.

వీబీజీ రామ్‌జీ చట్టంలో ప్రతిపాదించిన కొన్ని నిబంధనలు పేదలు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ కార్మికుల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకోకుండా చట్టాన్ని తీసుకురావడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. చట్టానికి పేరు మార్చడమే కాకుండా, అమలులో రాష్ట్రాలపై అదనపు ఆర్థిక బాధ్యతలు మోపడం సరైన విధానం కాదన్నారు.

అదేవిధంగా తెలంగాణకు సంబంధించిన ఇతర కీలక అంశాలను కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పీఎం ఆవాస్ యోజన కింద రెండు సంవత్సరాల క్రితమే తెలంగాణ ప్రభుత్వం లబ్ధిదారుల సర్వే పూర్తి చేసి కేంద్రానికి పంపించినప్పటికీ ఇప్పటికీ ఇళ్ల మంజూరు జరగలేదని, వెంటనే ఆమోదం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు.

ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద తెలంగాణలో మంజూరైన అనేక రహదారి పనులు అటవీ, వన్యప్రాణి అనుమతుల సమస్యలతో నిలిచిపోయాయని తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, నల్లమల, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ప్రాంతాల్లో రోడ్లు, నివాసాలు, బోర్లు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం కూడా అటవీ అనుమతుల కారణంగా నిలిచిపోతోందని వివరించారు. రోడ్లకు కేంద్రం మంజూరు ఇచ్చినప్పుడే అటవీ శాఖ నుంచి అవసరమైన క్లియరెన్స్‌లు కూడా కల్పించే విధానం తీసుకురావాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ నిధులను కూడా వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఈ అంశాలపై సానుకూలంగా స్పందించారని, అటవీ అనుమతుల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖతో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

వీబీజీ రామ్‌జీ చట్టంపై తెలంగాణ ప్రభుత్వ వైఖరి స్పష్టమని, రాష్ట్ర ప్రయోజనాలు, గ్రామీణ పేదల సంక్షేమం, ఆర్థిక పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన అనంతరమే మంత్రివర్గం తుది నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. కొత్త చట్టంలో చేరాలా, వద్దా అనే అంశంపై జూలై 2న జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశం అనంతరం అధికారికంగా కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ నిర్ణయం తెలియజేస్తామని మంత్రి తెలిపారు.

సమావేశంలో నూతన చట్టంపై అభ్యంతరాలు వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

వీబీజీ రామ్‌జీ చట్టానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన అభ్యంతరాలు, సూచనలను సమావేశంలో మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్)ను హక్కు ఆధారిత కార్యక్రమంగానే కొనసాగించాలని, ప్రతిపాదిత వీబీజీ రామ్‌జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త చట్టం గ్రామీణ పేదల పని హక్కును బలహీనపరచడంతో పాటు గ్రామ పంచాయతీల అధికారాలను తగ్గించి, రాష్ట్రాల పాత్రను పరిమితం చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రణాళిక, పనుల ఎంపిక, నిధుల కేటాయింపు, అమలు, పర్యవేక్షణ వంటి కీలక అధికారాలను కేంద్రం వద్దే కేంద్రీకరించడం సహకార సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.

16వ ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా మాత్రమే నిధుల కేటాయింపు చేయడం సమంజసం కాదని, గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్న వాస్తవ ఉపాధి డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని నిధులు కేటాయించాలని తెలంగాణ సూచించింది. గత ఐదేళ్లలో రాష్ట్రాలకు కల్పించిన పని దినాలకు 80 శాతం, ఆర్థిక సంఘం సిఫార్సులకు 20 శాతం వెయిటేజీ ఇవ్వాలని ప్రతిపాదించింది. వెనుకబడిన ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలు, ఐదో షెడ్యూల్ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి కోరారు.

కొత్త చట్టంలో కేంద్రం కేవలం 60 శాతం మాత్రమే నిధులు భరిస్తుండగా, మిగిలిన 40 శాతం రాష్ట్రాలపై భారం పడుతోందని మంత్రి సీతక్క తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రాయోజిత పథకాల వల్ల రాష్ట్రాలపై ఆర్థిక ఒత్తిడి పెరిగిందని, మరింత భారం మోపడం అమలును క్లిష్టతరం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాలతో సమగ్ర సంప్రదింపులు జరపకుండానే చట్టం రూపొందించడం సరికాదని, రాష్ట్రాలకు ప్రణాళిక, అమలు, పర్యవేక్షణలో మరింత అధికారాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

నూతన చట్టంలో అనుమతించే పనుల జాబితాను విస్తరించాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం, వ్యక్తిగత భూఅభివృద్ధి పనులు, వరదల అనంతర పునరుద్ధరణ పనులు, న్యూట్రి గార్డెన్లు, వెదురు తోటలు, కూరగాయల పందిళ్లు, పశుగ్రాస అభివృద్ధి, వర్క్‌షెడ్లు వంటి స్థానిక అవసరాలకు అనుగుణమైన పనులను చట్టంలో చేర్చాలని సూచించింది. రాష్ట్రాల స్థానిక అవసరాలకు అనుగుణంగా కొత్త పనులను ఆమోదించే స్వేచ్ఛ కల్పించాలని మంత్రి కోరారు.

పథకంలో ప్రతిపాదించిన తప్పనిసరి 60 రోజుల ఉపాధి విరామాన్ని పూర్తిగా ఉపసంహరించాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నిబంధన గ్రామీణ పేద కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని మంత్రి వివరించారు. రైతుల ప్రయోజనాలు, ఉపాధి కూలీల ప్రయోజనాలు పరస్పర విరుద్ధం కాదని, గ్రామీణ పరిస్థితులు రాష్ట్రానికో, ప్రాంతానికో భిన్నంగా ఉంటాయని చెప్పారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు, ఐదో షెడ్యూల్ ప్రాంతాలు, నీటి ఎద్దడి ప్రాంతాలు, మొక్కల పెంపకం కార్యక్రమాలు, రాష్ట్ర గృహ నిర్మాణ పథకాల పనులకు ఈ నిబంధన నుంచి మినహాయింపులు కల్పించాలని సూచించారు. తెలంగాణలోని ఐదో షెడ్యూల్ ప్రాంతాలకు ఈశాన్య రాష్ట్రాల తరహాలో 90:10 కేంద్ర రాష్ట్ర నిధుల నిష్పత్తిని అమలు చేయాలని కూడా కోరారు.

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, భూమిలేని వ్యవసాయ కూలీలు, చిన్న, సన్నకారు రైతులు, ఇతర బలహీన వర్గాల ప్రయోజనాలకు ఎలాంటి నష్టం కలగకుండా కొత్త చట్టంలో సవరణలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గ్రామ పంచాయతీల నుంచే వచ్చే వాస్తవ ఉపాధి డిమాండ్ ఆధారంగా ప్రణాళిక, పనుల ఎంపిక, నిధుల కేటాయింపు జరిగితేనే అత్యంత వెనుకబడిన గ్రామాలకు సమర్థవంతంగా ప్రయోజనం చేకూరుతుందని మంత్రి సీతక్క తెలిపారు.

గ్రామీణ పేద కుటుంబాల ఉపాధి హక్కులను పరిరక్షించడం, గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడం, రాష్ట్రాలకు తగిన స్వేచ్ఛ, గౌరవం కల్పించడం ద్వారా మాత్రమే గ్రామీణాభివృద్ధి లక్ష్యాలు సమర్థవంతంగా సాధ్యమవుతాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి, సహకార సమాఖ్య స్ఫూర్తితో గ్రామీణ భారత అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వోగ్ ఫ్యాషన్ వీక్?2026

### ఫ్యాషన్ ప్రపంచానికి హైదరాబాద్ వేదిక

హైదరాబాద్ ఫ్యాషన్ రంగంలో ప్రతిభను ప్రోత్సహిస్తూ, కొత్త మోడల్స్, డిజైనర్లు, ఫ్యాషన్ ప్రేమికులకు విశిష్ట వేదిక వోగ్ ఫ్యాషన్ వీక్ 2026 ప్రతిష్ఠాత్మక ఫ్యాషన్ వేడుక నగరంలో హోటల్ క్షత్రియ లో ఘనంగా జరిగింది.యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు ఫ్యాషన్ రంగంలో కెరీర్‌ను నిర్మించుకోవాలనుకునే వారికి ఇది అరుదైన అవకాశమని నిర్వాహకులు పేర్కొన్నారు.వివిధ రంగాల్లో పనిచేస్తూ ఫ్యాషన్ పై మక్కువతో ఉన్నవారికి ఇది ఒక్క చక్కని అవకాశం అని ప్రముఖ షోషలైట్, మోడల్, సుధ జైన్ అన్నారు హైదరాబాద్‌ను ఫ్యాషన్ రంగంలో ప్రపంచ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకొచ్చే విధంగా ఇ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వి 2 వి ఈవెంట్స్ ఫౌండర్ వోగ్ ఫ్యాషన్ వీక్ నిర్వాహకురాలు వందన దాసరి తెలిపారు.ఇ సందర్భంగా వోగ్ ఫ్యాషన్ వీక్ మ్యాగజైన్ ఆవిష్కరించారు

# ఒక్క సాకుతో ఎంతకాలం కాలం గడుపుతారు...

**మాటల పంచాయితీ కోసం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వేదిక కాదు**

**మాటలు కాదు ప్రజలకు పనులు కావాలి:ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/పోతిరెడ్డిపల్లిలో జరిగిన కళ్యాణాలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ మా ప్రభుత్వం పది సంవత్సరంలో 5 లక్షల కోట్ల అప్పు చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరానికి 4 లక్షల కోట్లు అప్పు చేసినారు,కాంగ్రెస్ ప్రభుత్వంలా హామీలు ఇచ్చి, తర్వాత మాటలు మార్చి తప్పించుకోవడం మాకు రాదు,ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడం, వాటి అమలు కోరడం మా బాధ్యత,అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియదా?... ఇప్పుడు ప్రతి హామీకి "గత ప్రభుత్వం అప్పులు చేసింది"లిఅనే ఒక్క సాకుతో ఎంతకాలం కాలం గడుపుతారు? మా ప్రభుత్వం 10 సంవత్సరాల్లో 5 లక్షల కోట్ల అప్పు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు ను , రాష్ట్రంలో అన్ని జిల్లాలో మౌలిక సదుపాయాలు కలించి ఆర్ రాష్ట్ర ఆస్తులను పెంచితే... మీరు రెండున్నర ఏండ్ల లో 4 లక్షల కోట్ల అప్పులు చేసి చేసింది ఏమీ...? ఒక్క అమీ సరిగ్గా అమలుచేయలే అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... పాలనలో మాత్రం పూర్తిగా విఫలమైంది,ప్రజలు అడిగింది సాకులు కాదు, అమలు అప్పులు చేసినా రాష్ట్ర ఆస్తులను పెంచాం అభివృద్ధికి బాటలు వేశాం,కానీ మీరు మాత్రం అప్పులను సాకుగా చూపిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టారు,ఇలాగే మాటలతో కాలం వెళ్లదీస్తే, ప్రజలే తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారు,తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన పాలన ఏదో ప్రజలకు బాగా తెలుసు మరో సంవత్సరం తర్వాత ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో, ఎవరి పాలనను నమ్ముతున్నారో బ్యాలెట్ బాక్స్ స్పష్టంగా చెబుతుంది అని అన్నారు.




# ఘనంగా నిర్వహించిన వికసిత్ భారత్ స్టూడెంట్ కాంక్లేవ్




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 29:**హైదరాబాద్‌లోని లివి బి ఐ టిలి కళాశాలలో భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుండే ఆధ్వర్యంలోవికసిత్ భారత్ స్టూడెంట్ ఎంక్లైవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిబీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ లి, లిబీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు లి హాజరై విద్యార్థులతో ప్రేరణాత్మకంగా సంభాషించారు.



ఈ సందర్భంగా వారు లివికసిత్ భారత్--2047లి లక్ష్యాలను వివరించి, అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో యువత ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, విద్య, ఉపాధి, స్టార్టప్‌లు, సాంకేతికత, ఆవిష్కరణలు, భారత భవిష్యత్ అభివృద్ధి వంటి అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. యువత తమ ప్రతిభను దేశ అభివృద్ధికి వినియోగిస్తూ లివికసిత్ భారత్--2047లి సాధనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్ ,ఎంపీలు ఈటెల రాజేందర్,డీకే అరుణ,బీజేపీ మరియు బీజేవైఎం రాష్ట్ర పదాధికారులు, నాయకులు, వివిధ విశ్వవిద్యాలయాలు మరియు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాడో పేడో అంటున్న ధర్మాన సోదరులు

శ్రీకాకుళం, జూన్ 29, వైయస్ జగన్మోహన్ రెడ్డి తో తాడోపేడో తేల్చుకునేందుకు ధర్మాన సోదరులు సిద్ధమయ్యారన్న ప్రచారం శ్రీకాకుళం పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తోంది. దానికి ప్రధాన కారణం దువ్వాడ శ్రీనివాస్. వైసీపీ ఎమ్మెల్సీగా ఉన్న శ్రీనివాస్ పై కొద్ది నెలల కిందట సస్పెన్షన్ వేటు పడిన సంగతి తెలిసిందే. ఆయన వ్యక్తిగత కుటుంబ వ్యవహార శైలితో పార్టీకి ఇబ్బందులు వస్తున్నాయని చెప్పి సస్పెన్షన్ వేటు వేశారు. అయితే దీని వెనుక ధర్మాన సోదరుల హస్తం ఉందని దువ్వాడ శ్రీనివాస్ ఆరోపిస్తూ వచ్చారు. ధర్మాన సోదరులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు కూడా చాలా సందర్భాల్లో. అయితే దువ్వాడ శ్రీనివాస్ పై కేవలం సస్పెన్షన్ వేటు కాదని.. పూర్తిగా పార్టీ నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని ధర్మాన సోదరులు పట్టుబడుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. దానికి కారణం లేకపోలేదు. లేనిపోని వివాదాలతో పార్టీని డ్యామేజ్ చేస్తున్నారు అనేది ధర్మాన సోదరుల అభిప్రాయం.కేవలం దువ్వాడ శ్రీనివాస్ లో ఉన్న దూకుడు తనం చూసి జగన్మోహన్ రెడ్డి ఎంతగానో ప్రోత్సహించారు. కింజరాపు ఫ్యామిలీని నియంత్రించేందుకు వీలుగా దువ్వాడ శ్రీనివాస్ కు ప్రోత్సాహం అందించారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన సరే ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఒకానొక దశలో మంత్రి పదవి ఇస్తారని కూడా ప్రచారం జరిగింది. అయితే 2024లో పార్టీ మొత్తం ఓడిపోయింది. అప్పుడు కూడా దువ్వాడ శ్రీనివాస్ పై నమ్మకం పెట్టుకుని మరీ జగన్ మోహన్ రెడ్డి చాన్స్ ఇచ్చారు. కానీ జగన్ అవకాశాలు ఇవ్వడం తప్పించి దువ్వాడ శ్రీనివాస్ నెగ్గుకు రాలేకపోతున్నారు అనేది హై కమాండ్ కు నివేదికలు అందాయి. 2019 ఎన్నికల్లో రాష్ట్రమంతా ప్రభంజనం వీచినా.. శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి దువ్వాడ శ్రీనివాస్ నెగ్గుకు రాకపోవడం వెనుక ఆయన వ్యక్తిగత వ్యవహార శైలి ఉందన్నది ఒక నివేదిక.తన కుటుంబ వ్యవహారాలను వీధిన పడేశారు. తన వ్యక్తిగత జీవితాన్ని పణంగా పెట్టారు. లేనిపోని వివాదాల్లో చిక్కుకున్నారు దువ్వాడ శ్రీనివాస్. అయితే ఆ పరిణామాలు జరిగిన వెంటనే జగన్మోహన్ రెడ్డి ఆయనపై చర్యలు తీసుకోలేదు. కొద్ది నెలల తర్వాత ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. కానీ ధర్మాన సోదరులు పనిగట్టుకుని తనపై సస్పెన్షన్ వేటు వేయించారు అని ఆరోపిస్తూ వచ్చారు దువ్వాడ శ్రీనివాస్. ఇప్పుడు కూడా ఆయన తాను తిరిగి వైసిపిలోకి వస్తానని.. ధర్మాన సోదరుల పని పడతానని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అటువంటి నేతను శాశ్వతంగా బహిష్కరించాల్సింది పోయి ఎంటర్టైన్ చేస్తున్నారు అంటూ ధర్మాన సోదరులు ఆగ్రహంతో ఉన్నారు. తక్షణం దువ్వాడ శ్రీనివాస్ పై శాశ్వత బహిష్కరణ చేయకపోతే తాము శ్రీకాకుళం జిల్లాలో రాజకీయం చేయమని భీష్మించుకుని కూర్చున్నారట. అందుకే ఇప్పుడు దువ్వాడ శ్రీనివాస్ యూటర్న్ తీసుకున్నారు. కింజరాపు ఫ్యామిలీని మళ్లీ టార్గెట్ చేసుకోవడం మొదలుపెట్టారు. మరి జగన్ ధర్మాన సోదరుల ఒత్తిడికి తలొగ్గుతారా? లేదా? అన్నది చూడాలి.

# వంశీ మోహన్, కొడాలి నానిలు.. ఔట్

విజయవాడ, జూన్ 29, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చాలామంది వివిధ కేసుల్లో అరెస్టు అయ్యారు. బెయిల్ పై బయటకు వచ్చి యాక్టివ్ రాజకీయాలు చేస్తున్నారు. అయితే వల్లభనేని వంశీ మోహన్ మాత్రం అటువంటి ప్రయత్నం కూడా చేయడం లేదు. అసలు గన్నవరంలో అడుగుపెట్టడం లేదు. సొంత వారి దగ్గరకు కూడా చేరడం లేదు. అదే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగించే విషయం. గన్నవరంలో వల్లభనేని వంశీ మోహన్ ను మార్చి కొత్త ఇన్చార్జిని తెస్తారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా ఓ కాంగ్రెస్ మహిళా నేత పేరు వినిపిస్తోంది. ఆమె అయితేనే అక్కడ రాజకీయాలను తట్టుకోగలరు అనేది పొలిటికల్గా వినిపిస్తున్న మాట. వల్లభనేని వంశీ మోహన్ పై జగన్మోహన్ రెడ్డి నమ్మకం కోల్పోయినట్లు ప్రచారం జరుగుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అందగాడుగా వల్లభనేని వంశీ మోహన్ కు పేరు ఉంది. ఎందుకంటే వల్లభనేని వంశీ మోహన్ అందాన్ని చూసి చంద్రబాబు తట్టుకోలేకపోయారని.. ఆయనపై విమర్శలు చేస్తున్నారని ఒకానొక సందర్భంలో జగన్మోహన్ రెడ్డి అభివర్ణించారు. అప్పటినుంచి వైసిపి అందగాడుగా వల్లభనేని వంశీ మోహన్ కు పేరు ఉంది. కానీ ఆ అందం జైలుకు వచ్చిన తర్వాత కనిపించలేదు సరి కదా.. అసలు పోల్చుకోలేకపోయారు కూడా. అంతలా కళావిహీనం అయ్యారు వల్లభనేని వంశీ మోహన్.2019లో రెండోసారి టిడిపి తరఫున గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. తర్వాత వైసీపీలోకి ఫిరాయించారు. రాజకీయాల్లో జంపింగులు సహజమే. కానీ అంతకుమించి అన్నట్టు వ్యవహరించారు వల్లభనేని. చంద్రబాబుపై వ్యక్తిగత కామెంట్లు చేయడంతో పాటు భువనేశ్వరి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సభ్య సమాజంలో చులకన అయ్యారు. తలెత్తుకో లేని విధంగా మారారు. అయితే ఇప్పుడు అదే వల్లభనేని వంశీ మోహన్ గన్నవరం లో యాక్టివ్ గా లేకపోయేసరికి? జగన్మోహన్ రెడ్డి మార్చేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఆయన స్థానంలో కాంగ్రెస్ మహిళా నేత సుంకర పద్మశ్రీ పేరు వినిపిస్తోంది. ఆమె సైతం బాధ్యతలు ఇస్తే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరి జగన్ మోహన్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

నాని సంగతి అంతేనా

యస్ జగన్మోహన్ రెడ్డి కొడాలి నానికి క్లాస్ పీకారా? పార్టీలో యాక్టివ్ విషయంలో సీరియస్ గా ఆదేశాలు జారీ చేశారా? ఇదే పరిస్థితి మరో మూడు నెలలు కొనసాగితే గుడివాడకు కొత్త ఇన్చార్జిను నియమించే అవకాశం ఉందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల జగన్ మోహన్ రెడ్డితో కొడాలి నాని భేటీ అయినట్లు తెలుస్తోంది. ప్రధానంగా గుడివాడ నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ కార్యకలాపాల గురించి చర్చించినట్లు సమాచారం. ఏమాత్రం పనితీరు బాగాలేదని.. ఇలా అయితే మార్చేస్తానంటూ జగన్మోహన్ రెడ్డి హెచ్చరించినట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం నడుస్తోంది. అయితే జగన్ ఈ నిర్ణయానికి రావడం వెనుక చాలా రకాల పరిణామాలు చోటు చేసుకున్నట్లు సమాచారం. పార్టీ ఓడిపోయి రెండు సంవత్సరాలు అవుతున్న కొడాలి నాని నియోజకవర్గానికి అందుబాటులోకి రాకపోవడాన్ని జగన్మోహన్ రెడ్డి తప్పు పడుతున్నట్లు ప్రచారం సాగుతోంది.అయితే ఇటీవల కొడాలి నాని బిజెపిలో చేరుతారని ఒక ప్రచారం అయితే మాత్రం జోరుగా సాగింది. మహారాష్ట్రకు చెందిన బిజెపి ఎమ్మెల్యేలతో కలిసి ఆయన ఆలయాల సందర్శనకు వెళ్లారు. అయితే అంతకుముందు కొడాలి నానిని పిలిచి జగన్ ఒక సూచన చేసినట్లు తెలుస్తోంది. ఈసారికి గుడివాడని విడిచిపెట్టి విజయవాడ ఎంపీ కి పోటీ చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. దీంతో కొడాలి నాని ఒక్కసారిగా రియాక్ట్ అయినట్లు సమాచారం. బిజెపి నేతలతో తిరగడం ద్వారా పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్నట్లు సంకేతాలు ఇస్తే.. జగన్మోహన్ రెడ్డి తన లైన్లోకి వస్తారని కొడాలి నాని భావించినట్లు తెలుస్తోంది. మరోవైపు కొడాలి నాని తన తమ్ముడి కుమారుడ్ని వారసుడిగా ఏకపక్షంగా ప్రకటించడానికి కూడా జగన్మోహన్ రెడ్డి తప్పు పట్టినట్లు తెలుస్తోంది.గన్నవరంలో నెలల తరబడి వల్లభనేని వంశీ మోహన్ అందుబాటులోకి రాలేదు. దానికి కారణం ఆయన నాలుగు నెలల పాటు జైలు జీవితం అనుభవించాల్సి వచ్చింది. కనీసం గుర్తుపట్టలేని విధంగా తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నారు . తనపై కూడా అనేక రకాల కేసులు ఉండడంతో వల్లభనేని వంశీ పరిస్థితి తనకు ఎదురవుతుందని కొడాలి నాని కి తెలుసు. పైగా గుడివాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పట్ల ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో గుడివాడలో నెగ్గుకు రావడం అంత సులువు కాదు అని కొడాలి నాని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల క్రమంలోనే ఆయన నియోజకవర్గం మొఖం చూడడం లేదని సమాచారం. అందుకే జగన్మోహన్ రెడ్డి ఇటీవల పిలిపించుకొని పూర్తిగా మాట్లాడినట్లు.. మరో నెల రోజుల్లో యాక్టివ్ కాకుంటే తన నిర్ణయం తాను తీసుకుంటానని ముఖం మీద చెప్పినట్లు టాక్ నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# గుర్రంగూడ ఫారెస్ట్ లో కేబీఆర్ తరహా ఎకో పార్కు..

హైదరాబాద్, జూన్ 29, హైదరాబాద్ నగర శివారులోని గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో బంజారాహిల్స్ కేబీఆర్ పార్కు తరహాలో అధునాతన ఎకో పార్కు ఏర్పాటుకు అటవీశాఖ పనులు ప్రారంభించింది. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకున్న అటవీ భూమిలో 142 ఎకరాల విస్తీర్ణంలో రూ.15 కోట్ల వ్యయంతో ఈ పార్కును నిర్మిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును ఈ ఏడాది డిసెంబరు లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో సైక్లింగ్ ట్రాక్‌లు, వాక్‌వేలు, ధ్యానమందిరాలతో పాటు సందర్శకుల రద్దీ నియంత్రణకు ఐదు ప్రవేశ ద్వారాలను ఏర్పాటు చేయనున్నారు.హైదరాబాద్ నగర శివారులోని గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో అత్యాధునిక హంగులతో సరికొత్త ఎకో పార్కు ఏర్పాటుకు అటవీశాఖ ముమ్మర కార్యాచరణ ప్రారంభించింది. బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కును తలపించేలా.. అన్ని రకాల అధునాతన సౌకర్యాలతో ఈ పార్కును రూపొందించనున్నారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ప్రాజెక్టుకు అధికారికంగా శంకుస్థాపన చేశారు.

అనంతరం అటవీశాఖ అధికారులు ఇందుకు సంబంధించిన ప్రతిపాదిత నివేదికను ఉన్నతాధికారుల ఆమోదం కోసం పంపించారు. సుమారు రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ఎకో పార్కు పనులను ఈ ఏడాది డిసెంబరులోపే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు గడువుగా నిర్దేశించుకున్నారు.గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్ మొత్తం 424 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా.. అందులో 142 ఎకరాలను ప్రత్యేకంగా ఎకో పార్కు అభివృద్ధి కోసం కేటాయించారు. ఈ పార్కులో సందర్శకుల కోసం సైక్లింగ్ ట్రాక్‌లు, ఆహ్లాదకరమైన వాక్‌వేలు, ప్రశాంత వాతావరణంలో యోగా చేసుకునేందుకు ధ్యానమందిరాలను నిర్మించనున్నారు. అలాగే వివిధ అధికారిక, అనధికారిక సమావేశాల నిర్వహణకు వేదికలు, సందర్శకులు కూర్చుని మాట్లాడుకునేందుకు వీలుగా పచ్చిక బయళ్లలో

ప్రత్యేక బెంచీలను ఏర్పాటు చేయనున్నారు. రోజుకు సుమారు 30 వేల మంది సందర్శకులు వచ్చినా తట్టుకునేలా ఈ పార్కును తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వందలాది మంది ఒకేసారి వస్తే ప్రవేశ ద్వారాల వద్ద రద్దీ ఏర్పడకుండా ఉండేందుకు వీలుగా పార్కుకు ఐదు వేర్వేరు చోట్ల ప్రధాన ప్రవేశ ద్వారాలను నిర్మిస్తున్నారు. వారాంతాల్లో కుటుంబాలతో గడిపేవారి కోసం ప్రత్యేక యాక్టివిటీ జోన్లు, పిల్లల వినోదం కోసం ప్లేజోన్లను కూడా సిద్ధం చేస్తున్నారు.గతంలో గుర్రంగూడ అటవీ ప్రాంతాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు తమ భూములంటూ ఆక్రమించుకుని కోర్టులను ఆశ్రయించి సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం ఫారెస్ట్ రేంజ్ అధికారి డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి కస్నా నాయక్‌లు లీగల్ టీమ్‌తో కలిసి పక్కా ఆధారాలు సేకరించారు.

# కాబోయే మొగుడిది బట్టతల.. అందుకే చంపేశా

పూణె, జూన్ 29, (న్యూస్ పల్స్) పూణే వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు తీవ్రత నేపథ్యంలో పోలీసులు సీన్ రిక్రియేషన్ చేశారు. ఫలితంగా దారుణమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు ఆ విషయాలను చెబుతున్నప్పుడు ఆందోళన వ్యక్తం చేశారంటే.. ఈ ప్లాన్ అమలు చేయడానికి సియా, కేతన్ ఎంత క్రూరానికి తెగబడ్డారో అర్థం చేసుకోవచ్చు. పోలీసులు నిర్వహించిన సీన్ రిక్రియేషన్లో దారుణమైన నిజాలు తెలుగులోకి వచ్చాయి. అవి సభ్య సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ సంఘటన యావత్ దేశాన్ని కలవరపాటుకు గురిచేస్తోంది అంటే.. ఆ సంఘటన తీవ్రత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.జూన్ 4న కేతన్ అగర్వాల్ ను చంపడానికి అతడికి కాబోయే భార్య సియా, ఆమె ప్రియుడు చేతన్ ప్రణాళిక రూపొందించారు. అయితే ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు. దీంతో జూన్ 18న మరోసారి ప్రణాళిక రూపొందించారు. ఉదయం ఏడు నుంచి సాయంత్రం పది గంటల వరకు ఈ వ్యవహారం మీదనే వారిద్దరు చర్చలు సాగించారు.ఆరోజు ఉదయం 7 గంటల నుంచి వారిద్దరు ప్లాన్ అమలు చేయడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో చేతన్ తనను గుర్తుపట్టకుండా ఉండడానికి తన మొబైల్ డాటాను ఆఫ్ చేశాడు. జిపిఎఫ్ ఆప్షన్ కూడా డిస్ యాక్టివేట్ చేశాడు.ఆరోజు ఉదయం 8 గంటలకు తన షాప్ దగ్గరికి చేరుకున్నాడు. తన ఫోన్ అక్కడే పెట్టి.. ఎటు వెళ్లలేదు అన్నట్టుగా అందరిని నమ్మించాడు. ఒకవేళ ఎవరైనా ఫోన్ చేస్తే లిఫ్ట్ చేసి మాట్లాడాలని.. తన దగ్గర పని చేసే కార్మికుడికి చెప్పాడు.తన మీద అనుమానం రాకుండా ఉండడానికి తన సంస్థలో పనిచేసే ఉద్యోగి ఫోన్ తీసుకొని.. కోట వద్దకు వెళ్లిపోయాడు. ఒకవేళ మాట్లాడాల్సిన అవసరం ఏర్పడితే అదే ఫోన్ నుంచి చేశాడు.ఆ కోట ప్రాంతంలో తనను ఎవరూ గుర్తు పట్టకుండా ఉండేందుకు హుడి ధరించాడు. తన మీద అనుమానం రాకుండా ఉండడానికి కొండమీదికి వెళ్లిపోయాడు.చేతన్ చెప్పినట్టుగానే కేతన్ అగర్వాల్ ను సియా కొండ ప్రాంతంలోని చివరి అంచు వరకు తీసుకొచ్చింది. అప్పటికి మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలు దాటింది. చేతన్ కు సియా సైగలు చేయడం మొదలుపెట్టింది. అప్పటిదాకా అక్కడ దాక్కుని ఉన్న చేతన్ ఒక్కసారిగా బయటికి వచ్చి కేతన్ ను పైనుంచి కిందికి నెట్టేసాడు.ఆ తర్వాత వారిద్దరు కిందికి వచ్చారు. సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల తర్వాత తన ఫోన్లో ఇంటర్నెట్ ఆన్ చేశాడు.ఇంటర్నెట్ ఆఫ్ చేస్తే తాను పోలీసులకు దొరకనని కేతన్ భావించాడు. కానీ పోలీసులు అదే ఆధారంతో అతడిని పట్టుకున్నారు. దాదాపు 10 గంటల 40 నిమిషాల పాటు అతడు ఇంటర్నెట్ నిలుపుదల చేశాడు. సీసీటీవీ ఫుటేజ్ లలో అతడు హుడీ ధరించిన చిత్రాలు దర్శనమిచ్చాయి. అతడి ఫోన్ కు వచ్చిన కాల్స్ వేరే వ్యక్తులు ఎత్తినట్టు పోలీసులు తమ పరిశీలనలో గుర్తించారు. అయితే సీన్ రీ క్రియేషన్ లో పోలీసులు కేవలం సియాను మాత్రమే తీసుకొచ్చారు.

# అండమాన్ సముద్రం లో పెద్ద కరెంట్ ప్రాజెక్టు...

న్యూఢిల్లీ, జూన్ 29, (న్యూస్ పల్స్) అండమాన్.. బ్రిటిష్ కాలంలో ఇక్కడ అత్యంత కఠినమైన కారగారాలను నిర్మించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వారిని ఇందులో వేసి చంపేశారు. నేటి ఆధునిక కాలంలో అండమాన్ పేరు గుర్తుకు వస్తే మనకు వెంటనే సముద్రం కళ్ళ ముందు కనిపిస్తుంది. ఇక్కడ దీవులు.. వివిధ రకాల తెగలు.. అవన్నీ కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తుంటాయి. అండమాన్ ప్రాంతం ప్రకృతి సంపదకు పెట్టింది పేరు. ఇక్కడ విశాలమైన సముద్ర తీరం పర్యాటకులను ఆకట్టుకుంటుంది.అండమాన్ కేవలం సముద్ర తీర ప్రాంతంగా.. దీవుల సముదాయంగానే ఉండదు.. ఇకపై ఈ ప్రాంతం దేశం మొత్తానికి సరిపడా కరెంట్ ను ఉత్పత్తి చేయబోతోంది. అలాగని ఇక్కడ విస్తారమైన బొగ్గు గనులు లేవు. జీవ నదులు అంతకంటే లేవు. ఇలాంటి చోట విద్యుత్ ఉత్పత్తి ఎలా సాధ్యమవుతుంది.. పైగా ఇది అత్యంత సున్నితమైన ప్రాంతం. అలాంటప్పుడు విద్యుత్ ఎలా తయారు చేస్తారు.. అనే ప్రశ్నలు మీలో వ్యక్తమవుతున్నాయి కదా.. దీనికి సమాధానమే ఈ కథనం.ప్రస్తుత కాలంలో విద్యుత్ అవసరాలు పెరిగిపోతున్నాయి. థర్మల్ పవర్ మీద ఎక్కువగా ఆధారపడితే పర్యావరణ కాలుష్యం ఏర్పడుతోంది. ప్రాజెక్టులలో నీరు ఉన్నప్పుడు మాత్రమే జల విద్యుత్ తయారీ సాధ్యమవుతుంది. గాలి బాగా వీచినప్పుడు మాత్రమే హైడల్ పవర్ ఉత్పత్తి చేయవచ్చు. ఇక సోలార్ పవర్ అయితే.. వర్షాకాలంలో తగినంత స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధ్యం కాదు. పైగా దీనికి భూమి చాలా కావాలి.ప్రకృతికి ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా.. విద్యుత్ అవసరాలు తీర్చుకునే మార్గం మీద మన దేశం దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే అండమాన్ ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయబోతోంది.

అండమాన్ అనేది హిందూ మహాసముద్రంలో ఒక భాగం. ఇక్కడ కేంద్రం హాట్ స్పాట్లను గుర్తించింది. ఎనర్జీ కన్వర్టర్లు.. హైబ్రిడ్ కన్వర్టర్లు ఏర్పాటు చేస్తారు. సముద్రం మీద ఒక వేదిక నిర్మించి.. వాటిపై వీటిని ఏర్పాటు చేస్తారు. ఇంటిగ్రేటెడ్ హైబ్రిడ్ పవర్ జనరేటర్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. ఇది మరికొన్ని సంవత్సరాలలో ఈ ప్రాజెక్టు ప్రారంభమవుతుంది. సముద్రంలో కావలసినంత శక్తి ఉంటుంది. ఈ శక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుంది. అలలు.. ఆటుపోట్లు.. ప్రభాహాల ద్వారా సహజ కదలికలు ఏర్పడతాయి. దీనివల్ల సముద్రంలో ఉన్న నీటి ఉష్ణోగ్రత ల వ్యత్యాసాన్ని కరెంట్ మాదిరిగా మార్చవచ్చు. సముద్ర జలాల్లో ప్రతి ఏడాది 9.2 లక్షల టెరా వాట్ (ఒక్క టెరా వాట్ పది లక్షల మెగా వాట్లకు సమానం) గంటల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు.సముద్రంలో అంతర్గతంగా దాగి ఉన్న శక్తిని సద్వినియోగం చేసుకోవడానికి బ్లూ ఎనర్జీ మార్గాలు ఉపయోగపడతాయి. అనేక దేశాలు సముద్రంలో ఆటుపోట్లు.. ప్రవాహాలు.. కెరటాలు.. అలలు వంటి వాటితో విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నాయి. అయితే భారత్ ఇందుకు భిన్నంగా ఆలోచిస్తోంది. కేవలం విద్యుత్ ఉత్పత్తి మాత్రమే కాకుండా.. సముద్ర జలల మీద సోలార్ ప్లేట్లను ఏర్పాటు చేస్తోంది. తద్వారా నదులు, సముద్ర జలాల మధ్య ఉన్న సాలినిటీ తేడాల ద్వారా కూడా కరెంటు తయారు చేసే మార్గాలను రూపొందిస్తుంది. భారత రూపొందించిన ఎక్స్క్లూజివ్ ఎకనామిక్ జోన్ లో సంవత్సరానికి టెరా వాట్ అవర్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే అవకాశం ఉంటుంది. ఇక మనదేశం ప్రతి ఏడాది 1600 టెరా వాట్ ల విద్యుత్ ను ఉపయోగించుకుంటున్నది. ఈ ప్రకారం చూసుకుంటే దాదాపు 575 సంవత్సరాలపాటు కోతలు లేకుండా దేశం మొత్తానికి ఇక్కడి నుంచి విద్యుత్ అందించే అవకాశం ఉంటుంది. దీనికోసం ఇప్పటికే ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఓషన్ ఎనర్జీ అట్లాస్ రూపొందించింది..సముద్ర జలాల నుంచి విద్యుత్తు తయారు చేయడం మంచి పని అయినప్పటికీ.. దీనికోసం చేసే ఖర్చు కూడా అదే స్థాయిలో ఉంటుంది . ఒక మెగావాట్ టైడల్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి దాదాపు 60 కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలి. ఒకవేళ సోలార్ పవర్ కు మూడు నుంచి నాలుగు కోట్లు.. పవన విద్యుత్ కు నాలుగు నుంచి ఐదు కోట్లు సరిపోతాయి. వచ్చే రోజుల్లో టెక్నాలజీ పెరుగుతుంది కాబట్టి సముద్ర జలాల నుంచి విద్యుత్ ఉత్పత్తికి చేసే ఖర్చు తగ్గుతుందని తెలుస్తోంది . భవిష్యత్తు కాలంలో కేవలం సముద్రాలు మాత్రమే మనుషుల కరెంటు అవసరాలు తీర్చుతాయని నిపుణులు అంటున్నారు.

# అద్దెకు బాయ్‌ఫ్రెండ్..
# లైంగిక సేవల పేరుతో వీడియోలు..

హైదరాబాద్, జూన్ 29, సోషల్ మీడియాలో వ్యూస్, లైకుల కోసం కొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు విచక్షణ లేకుండా ప్రవర్తిస్తున్నారు. అర్ధరాత్రి మద్యం దొరికే ప్రదేశాలు, అశ్లీల వెబ్‌సైట్లు, వ్యభిచార కేంద్రాలంటూ అసభ్యకర వీడియోలను పోస్టు చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. ఇలా అడ్డదారులు తొక్కుతున్న వారిలో డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యావంతులే ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. సమాజంలో చిచ్చుపెట్టేలా, నేరాలను ప్రోత్సహించేలా పోస్టులు పెట్టే వారిపై పోలీసులు సైబర్ పెట్రోలింగ్ ద్వారా నిఘా పెట్టారు. ఈ ఏడాది నాలుగు కమిషనరేట్లలో కలిపి ఇప్పటివరకు సుమోటోగా 456 కేసులు నమోదు చేశారు.ప్రస్తుతం సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల పేరుతో కొందరు చేస్తున్న చేష్టలు పరాకాష్టకు చేరుతున్నాయి. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ వీడియోలకు వ్యూస్, లైకులు సాధించడమే లక్ష్యంగా నైతిక విలువలను పూర్తిగా గాలికి వదిలేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో అర్ధరాత్రి వేళల్లో మద్యం దొరికే రహస్య ప్రదేశాలు, ఆన్‌లైన్‌లోని అశ్లీల వీడియోల వెబ్‌సైట్ల వివరాలు, నగరంలో ఫలానా ప్రాంతంలో వ్యభిచారం జరుగుతోందంటూ మహిళలతో మాట్లాడుతున్న వీడియోలను చిత్రీకరించి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తున్నారు. కేవలం ఫాలోవర్లను పెంచుకోవడానికి సమాజంపై ఎలాంటి ప్రభావం పడుతుందనే కనీస విచక్షణ లేకుండా ప్రవర్తిస్తున్నారు. నగరానికి చెందిన ఓ యువకుడు ఇంజినీరింగ్ పూర్తిచేసి మంచి ఉద్యోగ ప్రయత్నాలు చేయాల్సింది పోయి సామాజిక మాధ్యమాల్లో పాపులర్ అవ్వడానికి అడ్డదారులు తొక్కాడు. 'అద్దెకు బాయ్‌ఫ్రెండ్.. లైంగిక సేవలు' అంటూ సమాజం తలదించుకునేలా వీడియోలు రూపొందించాడు. కొద్ది రోజుల్లోనే వీటికి వ్యూస్, లైకులు విపరీతంగా వచ్చాయి. అయితే ఈ వ్యవహారాన్ని గమనించిన పోలీసులు.. సదరు వీడియోలు వ్యభిచారాన్ని, అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించేలా ఉన్నాయని నిర్ధారించి, పలు కఠిన సెక్షన్ల కింద ఆ యువకుడి ఛానల్‌పై కేసు నమోదు చేశారు.మరో ఘటనలో నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ కుర్రాడు డిగ్రీ పూర్తయ్యాక పోటీ పరీక్షల కోచింగ్ కోసం హైదరాబాద్‌కు వచ్చాడు. అమీర్‌పేటలోని ఒక రూమ్‌లో ఉంటూ.. అర్ధరాత్రి వేళల్లో స్నేహితులతో కలిసి తిరుగుతూ సరదాగా వీడియోలు చేయడం ప్రారంభించాడు. వీటికి ఆదరణ పెరగడంతో మరింత వేగంగా పాపులర్ అవ్వాలనే దురాశతో అడ్డదారి తొక్కాడు. నగరంలో ఫలానా ప్రాంతంలో వ్యభిచారం జరుగుతోందంటూ నిరాధారమైన వీడియోలను చిత్రీకరించి పోస్టు చేయడంతో చివరకు పోలీసుల నిఘాకు దొరికిపోయాడు.

అసభ్య పోస్టులు, కామెంట్లతో కూడిన వీడియోలు పెడుతూ పోలీసులకు చిక్కుతున్న వారిలో అత్యధికులు డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యావంతులైన విద్యార్థులే కావటం గమనార్హం. ఇది తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు విచారణకు పిలిచినప్పుడు వీరంతా తల దించుకుంటున్నారు. మంచి సమాచారం అందించే వీడియోలు చేస్తే జనాలు చూడటం లేదని, ఇలాంటి వివాదాస్పద వీడియోలు చేస్తేనే లైక్స్ ఎక్కువగా వచ్చి వేగంగా పాపులర్ అవుతామనే ఉద్దేశంతోనే ఈ తప్పులు చేసినట్లు పోలీసుల ఎదుట అంగీకరిస్తున్నారు.

# చైనాకు దీటుగా భారత్ పెద్ద డ్యామ్

ఇటానగర్,జూన్ 29, (న్యూస్ పల్స్) టిబెట్ ప్రాంతంలోని యార్లుంగ్ త్సాంగ్పో నది దిగువ భాగంలో ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ డ్యామ్ నిర్మాణాన్ని చైనా అధికారికంగా ప్రారంభించింది. ఈ ప్రాజెక్ట్‌కు మేడోగ్ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టారు. దీని సామర్థ్యం అక్షరాలా 60,000 మెగావాట్లు. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏంటంటే, ఈ భారీ డ్యామ్ మన దేశ అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుకు కేవలం 50 కిలోమీటర్ల దూరంలోనే నిర్మితమవుతోంది. ఈ నిర్మాణం భారత్‌కు భద్రతా పరమైన , పర్యావరణ పరమైన సవాలుగా మారింది. దీనివలన రాబోయే రోజుల్లో ఈశాన్య రాష్ట్రాల్లో నీటి కొరత, వరదలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. చైనా చేస్తున్న ఈ జల కుట్రకు భారత్ అంతే వేగంగా, వ్యూహాత్మకంగా సమాధానం ఇవ్వడానికి సిద్ధమైంది. అరుణాచల్ లోని అప్పర్ సియాంగ్, సియాంగ్ జిల్లాల పరిధిలో సియాంగ్ అప్పర్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ ను వేగవంతం చేయాలని కేంద్రం నిర్ణయించింది. ప్రభుత్వ రంగ దిగ్గజం ఎన్‌హెచ్‌పీసీ ఈ ప్రాజెక్ట్ బాధ్యతలను చూసుకుంటోంది. ఈ ప్రాజెక్ట్ గనుక పూర్తయితే ఇది భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద జలవిద్యుత్ కేంద్రంగా నిలుస్తుంది. దీని అంచనా వ్యయం సుమారు రూ. 1.5 లక్షల కోట్లు కావడం విశేషం. ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 47 బిలియన్ యూనిట్ల క్లీన్ ఎనర్జీ ఉత్పత్తి కానుంది. టిబెట్‌లో ప్రవహించే యార్లుంగ్ త్సాంగ్పో నది.. భారతదేశంలోకి ప్రవేశించగానే సియాంగ్ నదిగా మారుతుంది. ఆ తర్వాత అస్సాంలోకి వెళ్లాక దీనినే బ్రహ్మపుత్ర నది అని పిలుస్తారు. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం రాష్ట్రాల్లోని కోట్ల మంది ప్రజల తాగునీరు, సాగునీరు, జీవనోపాధికి ఈ నదే ప్రధాన ఆధారం. నది ఎగువ భాగంలో చైనా అంత పెద్ద డ్యామ్ కట్టడం వల్ల నదీ ప్రవాహ దిశ పూర్తిగా మారిపోయే ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల స్థానిక పర్యావరణ వ్యవస్థ దెబ్బతినడమే కాకుండా, దిగువన ఉన్న భారతీయ ప్రాంతాలలో అకస్మాత్తుగా ఊహించని వరదలు వచ్చే ముప్పు ఉంది. అయితే. భారత్ నిర్మించబోయే సియాంగ్ ప్రాజెక్ట్ కేవలం కరెంట్ ఉత్పత్తి కోసమే కాకుండా.. చైనా ఒకేసారి నీటిని వదిలితే వచ్చే కృత్రిమ వరదలను అడ్డుకోవడానికి, నీటిని నిల్వ చేయడానికి ఒక రక్షణ కవచంలా ఉపయోగపడనుంది. సరిహద్దులు దాటి ప్రవహించే నదులపై భారీ ప్రాజెక్టుల విషయంలో పారదర్శకత పాటించాలని, సమాచారాన్ని పంచుకోవాలని, ముందస్తు సంప్రదింపులు జరపాలని భారత్ చైనాపై ఒత్తిడి తెచ్చింది. కానీ, ఇప్పటివరకు చైనా స్పందించలేదు.చైనా తీరుపై భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఎగువ ప్రాంతాల్లో నిర్మించే ప్రాజెక్టుల వల్ల దిగువన ఉన్న ప్రాంతాలకు హాని కలగకుండా చూసుకోవాలని చైనాకు సూచించింది.

మోడీని కలిసిన టిబెట్ ప్రధాని

భారత్ అలా కాదు. అమెరికా మాదిరిగా ప్రయోజనాలు ఉండవు .. ప్రపంచం బాగుంటే చాలు అనుకునే టైపు. అలాగని తనను ఇబ్బంది పెట్టే దేశాలను భారత్ వదిలిపెట్టదు. అవసరమైతే అంతు చూస్తుంది. అంతానికి పోరాడుతుంది. బర్మా విషయంలో కూడా భారత్ అలానే వ్యవహరించింది. మన దేశానికి వ్యతిరేకమైన శక్తులను చైనా పెంచి పోషించి బర్మా తోలేది. బర్మా కేంద్రంగా ఆ శక్తులు మనమీద దాడులు చేసేవి. కాలా అనుగుణంగా భారత్ మారింది. ముఖ్యంగా గడిచిన 12 సంవత్సరాల కాలంలో భారత్ ఇంటి దొంగలను హతమార్చే పని పెట్టుకుంది.బర్మాలో దాగివున్న వ్యతిరేక శక్తులను తొక్కినార తీసింది. దీనికి బర్మా సహాయం కూడా తీసుకుంది. బర్మాలో ఒక దరిద్రమైన వ్యవస్థ ఉంది. అక్కడ సైనిక అధికారులే నేరుగా అధికారంలోకి వస్తుంటారు. గతంలో నోబెల్ శాంతి బహుమతి విజేత సూకీ బర్మా అధిపతి అయింది. అయితే అక్కడి సైనిక అధికారులు ఆమెను జైల్లో వేశారు. ఇప్పటికి జైలు నుంచి ఆమె విడుదల కాలేదు.ఇటీవల బర్మాకు కొత్త అధినేత వచ్చారు. ఆయన పేరు ఆంగ్ హ్లోయింగ్. ఆయనకు మన రక్షణ సలహాదారు అజిత్ దోవల్ ఫోన్ చేశారు. వెంటనే బర్మా అధినేత ఇండియాకు వచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిశారు. ఆ తర్వాత అనేక రకాల చర్చలు జరిగాయి. అనంతరం సానుకూల దృక్పథంతో బర్మా అధిపతి వెళ్ళిపోయారు.. అజిత్ దోవల్ ఫోన్ చేయడానికి ప్రధాన కారణం.. ఇండియా, బర్మా, థాయిలాండ్ వరకు నిర్మించే కాలదాన్ ప్రాజెక్టు గురించి ప్రధానంగా చర్చించారు. దీనివల్ల భారత్ నుంచి ఈశాన్య రాష్ట్రాలకు, దేశాలకు సరుకులు రవాణా చేయడం ఈజీ అయిపోతుంది. ఈ ప్రాజెక్టులో భాగస్వామి అవుతారా.. లేదా అనే విషయం మీద క్లారిటీ తీసుకోవడానికి బర్మా అధినేతను ఇండియాకు పిలిపించారు.

చైనా మాటలు నమ్మకుండా.. చైనా చెప్పినట్టు వినకుండా బర్మా అధినేత ఇండియాకు వచ్చారు. వాస్తవానికి బర్మాకు అధినేత అయిన తర్వాత ఆయన బీజింగ్ వెళ్లాల్సి ఉండేది. అజిత్ దోవల్ నుంచి ఫోన్ రాగానే బర్మా అధినేత నేరుగా ఇండియాకు వచ్చారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో అనేక రకాల చర్చలు జరిపారు. చివరికి సానుకూల దృక్పథంతో బర్మా తిరిగి వెళ్ళిపోయారు. సాధారణంగా ఇటువంటి వ్యవహారాలలో చైనా ముందుంటుంది.

కానీ ఈసారి చైనాను మించిపోయింది భారత్. ఫారిన్ పాలసీలో సరికొత్త మార్పు తీసుకురావడంతో చైనా తలలు పట్టుకుంటుంది. ఎందుకంటే కాలాదాన్ అందుబాటులోకి వస్తే లాజిస్టిక్ రంగంలో భారత్ తిరుగులేని స్థానంలో ఉంటుంది. అది తెలిసే చైనా తెగ ఉడికిపోతుంది.

## జంట జలాశయాలు నిండకముందే హిమాయత్ సాగర్ గేట్ల ఎత్తివేత

## ఎవరిర ప్రయోజనాల కోసమంటు ప్రజల ఆగ్రహం!

హైదరాబాద్ నగరంలో ఒకవైపు తాగునీటి ఎద్దడి ఇంకా కొనసాగుతుండగానే, జంట జలాశయాలు పూర్తిగా నిండకముందే హిమాయత్ సాగర్, అజిత్ నగర్ వద్ద ఉన్న హిమాయత్ సాగర్ జలాశయం గేట్లు ఎత్తడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. అధికారులు తీసుకున్న ఈ నిర్ణయంపై స్థానిక ప్రజలు, నగరవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి ఎద్దడి వేళ.. నీటి వృథా ఎందుకు? హైదరాబాద్లో ఈ సీజన్లో ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. నగరంలోని పలు ప్రాంతాలకు వాటర్ బోర్డ్ అధికారులు ఇప్పటికీ ట్యాంకర్ల ద్వారానే తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఇలాంటిక్లిష్టపరిస్థితుల్లో,జలాశయంపూర్తిగా నిండకుండానే నీటిని కిందకు వదిలేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. “హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చడం మానేసి, ఫామ్,హౌస్లనుకాపాడేందుకు నీటినివదిలేస్తారా?” అని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు.

ఫామ్ హౌస్లను కాపాడేందుకేనా?

ఓఎస్ఆర్ జలాశయం సమీపంలో ఉన్న పలువురు ప్రముఖుల ఫామ్ హౌస్లలోకి నీరుచేరకుండాచూసేందుకే అధికారులు ఈ ముందస్తు చర్యలకు పాల్పడ్డారనిస్థానికులు ఆరోపిస్తున్నారు. సామాన్య ప్రజల తాగునీటి అవసరాల కంటే కొందరి వ్యక్తిగత ప్రయోజనాలకే అధికారులు, పాలకులు పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మూసిలోకి నీటి విడుదలముందుగా ప్రకటించినట్లుగానే, జలమండలిఅధికారులు స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఓఎస్ఆర్ గేట్లను ఎత్తారు. ???శయానికి చెందిన 8వ నంబర్ 1గేటును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా పైకి లేపి, వెయ్యి క్యూసెక్కుల నీటిని మూసి నదిలోకి విడుదల చేశారు. జంట జలాశయాలు నింపాల్సిన నీటిని ఇలా నదిలోకి వదిలేయడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల డిమాండ్ ఇదేపూర్తిగా నిండే వరకు ఆగాలి

జంట జలాశయాలు పూర్తిగా నిండితేనే రాబోయే వేసవిలో హైదరాబాద్కు నీటి ఇబ్బందులుఉండవని, అంతవరకు గేట్లు ఎత్తకూడదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అసలు ఎవరి ప్రయోజనాల కోసం, ఏ ప్రణాళికతో ఈ నీటిని వదిలేశారో వాటర్ బోర్డ్ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరుతున్నారు.

## మన వరంగల్ వసీ

## మహేష్ దీక్షిత్ కొత్త ఐబీ ఛీఫ్..

వరంగల్, జూన్ 29, :దేశ రక్షణ, అంతర్గత భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన నిఘా విభాగం ఇంటెలిజెన్స్ బ్యూరో సరికొత్త బాస్‌ను కేంద్రం నియమించింది. భారత ప్రభుత్వ అత్యున్నత నియామకాల కమిటీ దేశ రక్షణ రంగంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పోస్టుకు తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి డాక్టర్ మహేష్ దీక్షిత్‌ను నియమించింది. దేశవ్యాప్తంగా ఉన్న అంతర్గత భద్రతా సవాళ్లు, సరిహద్దు ఉగ్రవాదం, సైబర్ దాడుల ముప్పు పెరిగిపోతున్న వేళ.. ప్రధాని నరేంద్ర మోదీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ టీమ్ ఈ వ్యూహాత్మక ఎంపిక చేసింది. ఈ నియామకంతో తెలుగు రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణ ఐపీఎస్ కేడర్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కినట్లయింది. క్షేత్రస్థాయిలో నిఘా ఆపరేషన్లు అత్యంత విజయవంతంగా నిర్వహించిన ట్రాక్ రికార్డ్ మహేష్ దీక్షిత్‌కు ఉంది.

గతంలో దేశంలోనే అత్యంత సున్నితమైన ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్‌లో ఆయన చేసిన కౌంటర్-ఇంటెలిజెన్స్ ఆపరేషన్స్ కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రశంసలు అందుకున్నాయి. షాడో ఆఫీసర్‌గా, టెక్-సావీ నిఘా నిపుణుడిగా పేరు తెచ్చుకున్న ఒక తెలుగు కేడర్ అధికారి.. దేశ రక్షణ వ్యవస్థకు గుండెకాయ లాంటి ఐబీకి చీఫ్ అయ్యారు. నూతన ఐబీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న డాక్టర్ మహేష్ దీక్షిత్ 1993 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేడర్‌లో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన.. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ కేడర్ కిందకు వచ్చారు. పోలీస్ సర్వీస్‌లో జాయిన్ అయిన మొదటి రోజు నుంచే టఫ్ ఆఫీసర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. క్షేత్రస్థాయిలో లా అండ్ ఆర్డర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, తెరవెనుక జరిగే నేరాలను, దేశద్రోహ వ్యూహాలను ముందే పసిగట్టే ఇంటెలిజెన్స్ బ్రెయిన్ ఆయన సొంతం. కేంద్ర ప్రభుత్వ డెప్యుటేషన్‌పై ఇంటెలిజెన్స్ బ్యూరోలో అడుగుపెట్టిన తర్వాత మహేష్ దీక్షిత్ కెరీర్ గ్రాఫ్ వేగంగా పెరిగింది. ఐబీలో జాయింట్

డైరెక్టర్‌గా, అదనపు డైరెక్టర్‌గా అత్యంత కీలకమైన విభాగాలను ఆయన పర్యవేక్షించారు. 2024 సెప్టెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఆయనను ఇన్-సిటు ప్రాతిపదికన స్పెషల్ డైరెక్టర్ గా పదోన్నతి కల్పించింది. నిఘా రంగంలో దశాబ్దాల అనుభవం, క్లిష్టమైన కేసులను ఛేదించడంలో ఆయన చూపిన చొరవను గుర్తించి, ప్రస్తుత ఐబీ డైరెక్టర్ పదవీకాలం ముగిసిన తరుణంలో కేంద్రం ఆయనకు దేశ నిఘా పగ్గాలను అప్పగించింది. మహేష్ దీక్షిత్ కెరీర్‌లో జమ్మూ కశ్మీర్‌లో చేసిన సేవలే కీలకంగా మారాయి. కశ్మీర్ లోయలో ఉగ్రవాదం, సరిహద్దు దాటి వచ్చే చొరబాట్లు, లోకల్ స్లీపర్ సెల్స్ నెట్‌వర్క్ ఉధృతంగా ఉన్న సమయంలో ఆయన అక్కడ ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. టెర్రర్ ఫండింగ్ మూలాలను దెబ్బతీయడం, సరిహద్దు అవతలి నుంచి వచ్చే కోడెడ్ మెసేజ్‌లను డీకోడ్ చేయడం ద్వారా

ఎన్నో భారీ ఉగ్రదాడులను ముందే భగ్నం చేయడంలో ఆయనది కీలక పాత్ర. ఆయన కాశ్మీర్‌లో ఉన్నప్పుడు సృష్టించిన హ్యూమన్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ నేటికీ నిఘా వర్గాలలో ఒక కేస్ స్టడీగా చెబుతుంటారు. లోకల్ ఇన్ ఫార్మర్ల ద్వారా సమాచారాన్ని సేకరించడంలో, టెక్నాలజీ ఆధారిత సర్వైలెన్స్‌ను సమన్వయం చేయడంలో మాస్టర్‌మైండ్‌గా నిలిచారు. కాశ్మీర్ ఆపరేషన్లలో చూపిన ఈ అసాధారణ ప్రతిభే ఆయనను ఢిల్లీలోని నార్త్ బ్లాక్ పెద్దలకు అత్యంత నమ్మకస్తుడైన ఆఫీసర్‌గా మార్చింది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అంతర్గత నిఘా గ్రిడ్‌ను బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారు. భారతదేశంలో ఇంటెలిజెన్స్ బ్యూరో అనేది దేశ అంతర్గత భద్రతను కాపాడే అత్యున్నత రహస్య నిఘా సంస్థ. విదేశీ నిఘా కోసం రా పనిచేస్తుంటే, దేశ సరిహద్దుల లోపల జరిగే విద్రోహ చర్యలు, తీవ్రవాదం,

నక్సలిజం, అంతర్గత కల్లోలాలను అణచివేయడానికి ఐబీ శ్రమిస్తుంది. అటువంటి సంస్థకు డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం అంటే ముళ్ల కిరీటాన్ని ధరించడమే. ప్రస్తుత డిజిటల్ యుగంలో నూతన ఐబీ చీఫ్ మహేష్ దీక్షిత్ ముందు చాంతాడంత సవాళ్లు ఉన్నాయి. సైబర్ వార్‌ఫేర్, డిజిటల్ దాడులు, ప్రభుత్వ డేటా హ్యాకింగ్ ప్రయత్నాలు, డీప్‌ఫేక్, సోషల్ మీడియా ప్రొపగాండాకు బ్రేక్ వేయడం. దేశంలోని ప్రధాన నగరాల్లోని స్లీపర్ సెల్స్ కదలికలపై డేగకన్ను వేసి ఉంచడం ఇవన్నీ నియంత్రించడం ఆయన ముందు ఉన్న సవాళ్లు. రాబోయే రోజుల్లో దేశీయంగా, అంతర్జాతీయంగా ఎదురయ్యే సరికొత్త భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి ఒక డైనమిక్, యాక్షన్-ఓరియెంటెడ్ ఆఫీసర్ అవసరమని భావించే మహేష్ దీక్షిత్‌ను ఎంపిక చేశారు. ప్రస్తుతం పొరుగు దేశాలలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, సరిహద్దుల్లో ఉద్రిక్తతల వల్ల దేశంలో అంతర్గత శాంతిభద్రతలు అత్యంత ముఖ్యం. ఏ చిన్న ఇంటెలిజెన్స్ వైఫల్యం జరిగినా అది దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తుంది. అందుకే, దేశంలోని ప్రతి అంగుళంపై అవగాహన ఉన్న, ముఖ్యంగా కాశ్మీర్ వంటి కఠిన ప్రాంతాల్లో ఉగ్రవాద నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పాతరేసిన అనుభవం ఉన్న దీక్షిత్ అయితేనే ఈ పదవికి నూటికి నూరుపాళ్లు న్యాయం చేయగలరని కేంద్రం గట్టిగా విశ్వసించింది.

## ఇండియాలో హైడ్రోజన్ ట్రైన్స్..

ముంబై,జూన్ 29, రోజురోజుకు మనుషుల సంఖ్య పెరిగిపోతుంది. ప్రయాణాలు చేసే వారి సంఖ్య కూడా అధికమవుతోంది. ప్రజల అవసరాలు పెరిగిపోతున్నాయి. ప్రజలు ఉపయోగించే సరుకులు కూడా అదే స్థాయిలో ఎక్కువ అవుతున్నాయి. ఇలాంటి అప్పుడు సరుకు రవాణా చేయడం కష్టతరంగా మారుతుంది. దీనికి తోడు రైళ్లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాల్సిన అవసరం ఏర్పడుతోంది.మనదేశంలో అనేక విధాలుగా విద్యుత్ తయారవుతున్నప్పటికీ.. ఎక్కువగా థర్మల్ విధానంలోనే కరెంటు తయారు చేస్తున్నారు. థర్మల్ కరెంటు తయారీకి బొగ్గు.. నీరు అవసరం. బొగ్గు అనేది ఒక పరిమితమైన వనరు. ఇలానే తవ్వుకుంటూ పోతే భవిష్యత్తులో బొగ్గు అనేది ఉండదు. అప్పుడు భవిష్యత్ తరాలు ఇబ్బంది పడుతుంటాయి. అందువల్లే సరికొత్త ఆవిష్కరణ చేశారు శాస్త్రవేత్తలు.విద్యుత్ కాకుండా.. బొగ్గును మండించడం ద్వారా కాకుండా.. హైడ్రోజన్ ద్వారా రైళ్ళను నడిపిస్తున్నారు.. ప్రపంచంలో ఇప్పటికే జర్మనీ, చైనా, జపాన్, అమెరికా దేశాలలో హైడ్రోజన్ తో నడిచే రైళ్లు ఉన్నాయి. అక్కడ అవి విజయవంతంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి.. డీజిల్ రైళ్లకు ఇవి ప్రత్యామ్నయం. వీటివల్ల ఇంధనం ఖర్చు తగ్గుతుంది. కాలుష్యం ఉండదు. శబ్ద కూడా తక్కువ. కేవలం 15 నుంచి 20 నిమిషాల వ్యవధిలోనే ఇంధనం నింపొచ్చు.. దీనివల్ల ఒక్కసారి నింపితే రైలు 1000 కిలోమీటర్ల వరకు ప్రయాణం సాగిస్తూ ఉంటుందిమనదేశంలో సరుకు రవాణా రైళ్ల ద్వారానే అధికంగా సాగుతూ ఉంటుంది. ప్రయాణికులు కూడా కార్యకలాపాలను రైళ్ల ద్వారానే సాగిస్తూ ఉంటారు. రైల్వే శాఖ రైళ్లను నడపడానికి విద్యుత్.. డీజిల్ అధికంగా వినియోగిస్తోంది.. వీటి ఖర్చు కూడా అధికంగా ఉంటున్నది. అందువల్లే హైడ్రోజన్ ఆధారంగా మన దేశంలో కూడా రైళ్లు నడపబోతున్నారు. ఇప్పటికే దేశంలో తొలి హైడ్రోజన్ ట్రైన్ చివరి దశ ట్రయల్ పూర్తయింది. హర్యాన రాష్ట్రంలోని జింద్ , సోనిపాట్ మార్గంలో 120 కిలోమీటర్ల వేగంతో ఈ రైలును పరీక్షించారు. అది విజయవంతం కావడంతో.. త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తారని తెలుస్తోంది. హైడ్రోజన్ రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తే రైల్వే శాఖ మీద ఆర్థికంగా ఒత్తిడి తగ్గుతుంది. మరిన్ని కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేయడానికి అవకాశం కలుగుతుంది.

## కేటీఆర్, సబితా ఇంద్రరెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు.

రంగారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి. కేటీఆర్ విమర్శలకు గట్టి కౌంటర్ ఇచ్చి అనంతరం మహేశ్వరంలో కేటీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గార్ల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై దహనం చేసి తమ నిరసన వ్యక్తంచేశారు. మహేశ్వరంలో బహిరంగ సభలో బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి.దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై కేటీఆర్ చిల్లర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు, ప్రజల మద్దతుతో నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని చూసి కేటీఆర్‌కు ఓర్వలేకపోతున్నారు. 420 అబద్ధాలతో పదేళ్లు రాష్ట్రాన్ని ఆగం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో రైతురాజ్యం.. కేటీఆర్ అహంకారానికి ప్రజలే బుద్ధి చెబుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగాముళ్లపూడి వెంకటరమణ 95వ జయంతి

ముళ్లపూడి వెంకటరమణ 95వ జయంతి సందర్భంగా అక్షజ్ఞ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో, ముళ్లపూడి కుటుంబ సభ్యుల సౌజన్యంతో ‘50 ఏళ్ల భక్తకన్నప్ప’ చిత్ర ప్రదర్శన నిర్వహించారు.చిత్ర ప్రదర్శనకు ముందు అక్షజ్ఞ పబ్లికేషన్స్ ప్రచురించిన ‘గిరీశం లెక్చర్లు’, ‘ఇద్దరమ్మాయిలు ముగ్గురు అబ్బాయిలు’, ‘భక్తకన్నప్ప వెండితెర నవల’ పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హాస్యానందం మాసపత్రిక నిర్వహించిన ముళ్లపూడి వెంకటరమణ సింగిల్ పేజీ హాస్యకథల పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, శాంతా బయోటిక్స్ వ్యవస్థాపకుడు కె. ఐ. వరప్రసాద్ రెడ్డి, ప్రముఖ ఛాయాగ్రాహకులు, దర్శకులు ఎస్. గోపాల్ రెడ్డి, ఛాయాగ్రాహకుడు ఎం.వి. రఘు, ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు సి.వి.ఎల్.ఎన్. ప్రసాద్, హాస్యానందం మాసపత్రిక ఎడిటర్ రాము తదితరులు హాజరయ్యారు.అక్షజ్ఞ పబ్లికేషన్స్ ప్రతినిధి వెంకట్ స్వాగతోపన్యాసం చేశారు. కార్యక్రమంలో ముళ్లపూడి వెంకటరమణ తెలుగు సాహిత్యం, సినీ రంగానికి అందించిన విశిష్ట సేవలను వక్తలు కొనియాడారు.

## బెల్ట్ షాపులు ఉన్నందుకు కరెంట్ కట్

వరంగల్, జూన్ 29జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని నష్కల్ గ్రామం మద్యపాన రహిత గ్రామంగా మారాలని ఇటీవల తీర్మానం చేసుకుంది. అదే లక్ష్యంతో ఒక నిర్ణయాన్ని అమలు చేసింది. గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయిస్తున్న ఆరుగురి ఇళ్లకు అధికారులు విద్యుత్ కనెక్షన్లను పూర్తిగా తొలగించారు. మద్యం రహిత గ్రామం కోసం గతంలో గ్రామసభలో ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయం మేరకే ఈ చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ శాతబోయిన రాజు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విషయం హాట్ టాపిక్ అవుతోంది.గ్రామ పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం... చిల్పూర్ మండలంలోని నష్కల్ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడవడం వల్ల స్థానిక యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు. దీనివల్ల వారు చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకునే ప్రమాదం ఉందని చాలా మంది గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.

యువత భవిష్యత్తును, కుటుంబాల బాగును దృష్టిలో ఉంచుకుని, గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నియంత్రించాలని గతంలోనే గ్రామసభలో ప్రత్యేక తీర్మానం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా గ్రామంలో మద్యం విక్రయిస్తే వారి రేషన్ కార్డు, కరెంటుతో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను కూడా నిలిపివేస్తామని సర్పంచ్ శాతబోయిన రాజు హెచ్చరించారు.గొప్ప చరిత్ర, ఆధ్యాత్మిక విలువలు ఉన్న నష్కల్ గ్రామాన్ని ఆదర్శవంతమైన మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో సర్పంచ్ శాతబోయిన రాజు నేతృత్వంలో గ్రామ పెద్దలు ఈ కఠినమైన నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు ప్రజలందరితో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు తీర్మానించారు. కాగా, ప్రస్తుతం కరెంటు కనెక్షన్ కోల్పోయిన వ్యక్తులు, ఇకపై గ్రామంలో ఎలాంటి మద్యం అమ్మేది లేదని ధికారికంగా బాండు పేపర్ రాసి ఇస్తేనే.. వారి ఇళ్లకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని పంచాయతీ వర్గాలు స్పష్టం చేశాయి.

# చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు స్టీల్ బ్రిడ్జి

హైదరాబాద్, జూన్ 29, హైదరాబాద్ నగరవాసులకు గుడ్‌న్యూస్. పాతబస్తీ పరిధిలోని చంచల్‌గూడ నుంచి సంతోష్‌నగర్ వరకు జీహెచ్ఎంసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్టీల్ బ్రిడ్జి పనులన్నీ దాదాపుగా పూర్తయ్యాయి. రూ.620 కోట్ల అంచనా వ్యయంతో 3.32 కిలోమీటర్ల పొడవున 85 పిల్లర్లతో ఈ వంతెనను నిర్మించారు. ఈ మార్గంలో ప్రధాన పనులైన బిటుమినస్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణం పూర్తి కాగా.. మరో నెల రోజుల్లో దీనిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి బల్దియా వేగంగా అడుగులు వేస్తోంది. గతంలో భూసేకరణ, కరోనా లాక్‌డౌన్, నిధుల కొరత వల్ల ఈ ప్రాజెక్టు ఆలస్యమైనప్పటికీ.. ప్రస్తుతం పనులు పూర్తి

చేసుకోని ప్రారంభానికి సిద్ధమైంది. హైదరాబాద్ నగర ప్రజలకు, ముఖ్యంగా పాతబస్తీ పరిధిలోని సంతోష్‌నగర్, చంచల్‌గూడ, సైదాబాద్ పరిసర ప్రాంతాల వాహనదారులకు త్వరలోనే ట్రాఫిక్ కష్టాల నుంచి శాశ్వత విముక్తి లభించనుంది. చంచల్‌గూడ జైలు జంక్షన్ నుంచి సంతోష్‌నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై జీహెచ్ఎంసీ చేపట్టిన ప్రతిష్టాత్మక సంతోష్‌నగర్ స్టీల్ బ్రిడ్జి పనులన్నీ దాదాపుగా ముగింపు దశకు చేరుకున్నాయి. మరో నెల రోజుల్లోనే ఈ వంతెనపై వాహనాలు రయ్యిరయ్యిన దూసుకెళ్లనున్నాయని జీహెచ్ఎంసీ అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన మిగిలిన చిన్నపాటి అనుబంధ పనులను బల్దియా ఇంజినీరింగ్ విభాగం యుద్ధప్రతిపాదికన చకచకా పూర్తిచేస్తోంది. ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన పనులైన బ్రిడ్జిపై బిటుమినస్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణాన్ని అధికారులు విజయవంతంగా పూర్తిచేయించారు. ఈ విషయమై జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజినీర్ సహాదేవ్ రత్నాకర్ శుక్రవారం మాట్లాడుతూ.. వంతెనకు సంబంధించిన సివిల్, రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయని కేవలం చిన్నపాటి తుది మెరుగులు మాత్రమే మిగిలున్నాయని స్పష్టం చేశారు. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం కింద రూ.620 కోట్ల భారీ వ్యయంతో 3.32 కిలోమీటర్ల పొడవున ఈ భారీ స్టీల్ వంతెనను నిర్మిస్తున్నారు. ఈ బ్రిడ్జి అందుబాటులోకి ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. సంతోష్ నగర్ నుంచి చంచల్‌గూడ ప్రయాణం కేవలం ఐదు నిమిషాల్లోనే ముగిసిపోతుంది. మొత్తం 85 పిల్లర్లపై ఈ అధునాతన స్టీల్ వంతెనను డిజైన్ చేశారు. ప్రస్తుతం బ్రిడ్జి పైన, కింద నిర్మించాల్సిన ర్యాంప్ పనులు, రక్షణ గోడ నిర్మాణం, జాయింట్ల విస్తరణ పనులతో పాటు బ్రిడ్జి కింద కాలిబాట గోడల నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని సైతం నెల రోజుల్లో పూర్తి చేస్తామని ఆయన వివరించారు. సంతోష్‌నగర్, సైదాబాద్, ఐఎస్ సదన్ క్రాస్ రోడ్డు పరిధిలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు

2018-19 ఆర్థిక సంవత్సరంలోనే అంకురార్పణ జరిగింది. అయితే, ప్రారంభమైన తర్వాత ఈ ప్రాజెక్టు అనేక ఆటంకాలను ఎదుర్కొని తీవ్రంగా ఆలస్యమైంది. దీనికి ప్రధాన కారణం పాతబస్తీలోని అత్యంత రద్దీ ప్రాంతాల గుండా ఈ బ్రిడ్జి వెళ్తుండటంతో.. భూసేకరణ ప్రక్రియ జీహెచ్ఎంసీకి కత్తిమీద సాములా మారింది. వందలాది ప్రైవేటు ఆస్తులు, దుకాణాల యజమానులతో సంప్రదింపులు జరిపి వారికి పరిహారం చెల్లించి భూములు సేకరించడానికి దాదాపు రెండేళ్లకు పైగా సమయం పట్టింది. దీనికి తోడు కరోనా మహమ్మారి, లాక్‌డౌన్ల కారణంగా పనులు పూర్తిగా స్తంభించిపోయాయి. వలస కార్మికులు వారి స్వగ్రామాలకు తరలిపోవడం, స్టీల్ ముడిసరుకు కొరత ఏర్పడటం, మార్కెట్లో ఉక్కు ధరలు విపరీతంగా పెరగడంతో కాంట్రాక్ట్ సంస్థలు పనులను నత్తనడకన సాగించాయి. ఆ తదుపరి కాలంలో జీహెచ్ఎంసీలో

ఏర్పడిన నిధుల కొరత, బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, భూగర్భ డ్రైనేజీ మరియు తాగునీటి పైప్‌లైన్ల తరలింపు వంటి సాంకేతిక సమస్యల వల్ల కూడా ఈ బ్రిడ్జి ఏళ్ల తరబడి పెండింగ్‌లో పడింది. గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు విడుదల చేయడంతో ఎట్టకేలకు ఆరు సంవత్సరాల నిరీక్షణకు తెరదించుతూ వంతెన ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది.

# హైదరాబాద్ లో నకిలీ గోల్డ్ మ్యాన్స్....

హైదరాబాద్ జూన్ 29, పొందూరు కాటన్ వేస్తారు. దానికి తగ్గట్టుగా వైట్ షూ ధరిస్తారు. మెడలో కిలోల కొద్ది బంగారం ధరిస్తారు. చివరికి మహిళలు కూడా అసూయపడే విధంగా బంగారు నగలు వేసుకుంటారు. పశువుల మెడలో వేసే పలుపు తాళ్ల మాదిరిగా బంగారు గొలుసులు ధరించి ట్రెండ్ సెట్టర్లుగా నిలుస్తూ ఉంటారు. సోషల్ మీడియాలో ప్రత్యేకంగా గ్రూపులు నిర్వహిస్తూ ఉంటారు. సెలబ్రిటీలతో ఫోటోలు దిగుతూ ఉంటారు. సదర్ పండుగలు.. బోనాల పండుగలు.. ఇతర వేడుకల సమయంలో బంగారం ధరించి సందడి చేస్తుంటారు. వివిధ సినిమా ఫంక్షన్ల లో కనిపిస్తూ ఉంటారు. ఆటోగ్రాఫ్ లు ఇస్తూ అదరగొడుతుంటారు. చుట్టూ మళ్ళీ మార్బలంతో హల్ చల్ సృష్టిస్తుంటారు. ఒకప్పుడు ఇటువంటి బంగారాజులు ఒకరి ఇద్దరు మాత్రమే ఉండేవారు. ఇటీవల కాలంలో వీరి సంఖ్య పెరిగిపోయింది. ఓ నివేదిక ప్రకారం హైదరాబాదులో దాదాపు 50 మందికి పైగా ఇటువంటి గోల్డ్ మ్యాన్ లు ఉన్నారు. వీరంతా ఆ స్థాయిలో బంగారం ఎలా సంపాదించారు?. వీరికి ఆ బంగారం ఎక్కడి నుంచి వచ్చింది అనే విషయాల మీద ఆ మధ్య పోలీసులు ఫోకస్ పెట్టడంతో.. వీరి బాగోతం బయటపడింది. తాజాగా తెలంగాణ పోలీసులు అత్తాపూర్ ప్రాంతానికి చెందిన సూర్య కుమార్ అలియాస్ సూర్య భాయ్ ని అరెస్ట్ చేశారు. సూర్య ఒంటిమీద బంగారం ధరించి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచేవాడు. ఇతడికి సోషల్ మీడియాలో లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ఇతడు ధరించిన బంగారం నిజమని చాలామంది అప్రోచ్ అయ్యారు. అందులో ఒకడిని సూర్య నిండా ముంచాడు. తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానని హిమాయత్ నగర్ కు చెందిన ఒక కేఫ్ నిర్వాహకుడికి ఏకంగా 32. 30 లక్షలకు ముంచాడు. ఎంతసేపటికి బంగారం ఇవ్వకపోవడంతో ఆ వ్యక్తి సూర్యను నిలదీశాడు. దీంతో మూడు ఐఫోన్లు ఇచ్చాడు. 20 లక్షలకు చెక్కులు ఇచ్చాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు మళ్లీ ఆ కేఫ్ నిర్వాహకుడు కొంతమందితో కలిసి సూర్య ఇంటికి వెళ్లారు. అక్కడ గొడవ చేయడంతో.. సూర్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. సూర్యను పోలీసులు విచారించగా అతని అసలు రంగు బయటపడింది. సూర్య ధరించేది నిజమైన బంగారం కాదు. అది పూర్తిగా వన్ గ్రామ్ గోల్డ్. హైదరాబాద్ నగరంలో ఉన్న బంగారు బాబులు మొత్తం ధరించేది వన్ గ్రామ్ గోల్డ్ మాత్రమే. హైదరాబాదు నగరంలో నిజమైన గోల్డ్ ధరించే వారు కేవలం ఇద్దరు మాత్రమేనని తెలుస్తోంది వారు కూడా పాత బస్తీలో ఉంటారని పోలీసులు చెబుతున్నారు. మిగతా వారంతా ఇలా రోల్డ్ గోల్డ్ ధరించి.. జనాలను మోసం చేస్తున్నారని.. సోషల్ మీడియాలో హైప్ కోసం ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు అంటున్నారు. ఇటువంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# కావడిగుండ్ల గ్రామంలో పెద్దపులి సంచారం



భద్రాద్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల గ్రామ శివారులో పెద్దపులి సంచరించి ఎద్దుపై దాడికి యత్నించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పశువులు, గ్రామస్థుల అప్రమత్తతతో పులి అడవిలోకి వెళ్లిపోగా, అటవీశాఖ అధికారులు పాదముద్రల ఆధారంగా గాలిస్తూ సాయంత్రం, రాత్రి వేళల్లో ఒంటరిగా అడవికి వెళ్లవద్దని ప్రజలను హెచ్చరించారు.

## అర్ధరాత్రి గిరిజన బాలికల హాస్టల్‌లో కలకలం

## హాస్టల్ భవనం పైనుంచి దూకిన ఇంటర్ విద్యార్థిని మహేశ్వరి

## కాలు విరగడంతో గాంధీ ఆస్పత్రికి తరలింపు

## ఘటనపై విచారణ ప్రారంభం

## వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్ గుర్తి గ్రామ సమీపంలో ఉన్న హాస్టల్లో సంఘటన

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గ్రామ శివారులో ఉన్న గిరిజన బాలికల వసతి గృహంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘటన కలకలం రేపింది. హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మహేశ్వరి హాస్టల్ భవనం పై నుంచి దూకినట్లు సమాచారం. ఈ ఘటనలో ఆమె కాలుకు తీవ్ర గాయమై ఎముక విరగడంతో తొలుత స్థానికంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించి లో చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. విద్యార్థిని భవనం పై నుంచి ఎందుకు దూకింది అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. కుటుంబ సమస్యల కారణంగానా, లేక ఇతర వ్యక్తిగత లేదా విద్యాసంబంధిత కారణాలున్నాయా అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు హాస్టల్‌ను సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థినితో పాటు హాస్టల్ సిబ్బంది, తోటి విద్యార్థుల నుంచి కూడా వివరాలు తెలుసుకునే ప్రయత్నం జరుగుతోంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. విచారణ అనంతరం అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# డ్రైవింగ్ లైసెన్స్ ఇక కష్టం.

హైదరాబాద్ జూన్ 29, వాహనదారులకు అలర్ట్.. ఇకపై డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అంత సులువు కాదు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, వాహనదారులలో ట్రాఫిక్ నియమాలపై పూర్తి అవగాహన పెంచడానికి రవాణాశాఖ సరికొత్త నిబంధనలను తీసుకువస్తోంది. గతంలో లాగా కేవలం వెహికల్ నడపడం వస్తే సరిపోదు. ఇకనుంచి ఆర్టీఏ నిబంధనల ప్రకారం అగ్నిపరీక్షలు పాస్ కావాల్సిందే. ఇందుకోసం రవాణాశాఖ సరికొత్త విధివిధానాలను రూపొందిస్తోంది. ఈ కొత్త విధానం ప్రకారం లైసెన్స్ ప్రక్రియ ఎలా ఉండబోతుందో ఇక్కడ తెలుసుకుందాం.

కొత్త పరీక్షల విధానం:

మొదటి దశ : ఎల్ఎల్ఆర్ కోసం స్లాట్ బుక్ చేసుకుని, ఆన్‌లైన్ పరీక్షలో పాస్ కావాలి. ఇందులో ట్రాఫిక్ నియమాలపై కనీస అవగాహనను పరీక్షిస్తారు.

2 ఆన్‌లైన్ టెస్టులు: ఎల్ఎల్ఆర్ వచ్చిన తర్వాత, తుది డ్రైవింగ్ టెస్ట్‌కు వెళ్లే లోపు అభ్యర్థులు మరో రెండు ఆన్‌లైన్ పరీక్షలు అటెండ్ అయ్యి, పాస్ కావాల్సి ఉంటుంది. వీటిని అభ్యర్థులు తమ ఇంటి నుంచే రాసుకోవచ్చు

డ్రైవింగ్ టెస్ట్: పైన పేర్కొన్న ఆన్‌లైన్ పరీక్షల్లో పాసైన వారికి మాత్రమే టెస్ట్ ట్రాక్‌పై వాహనం నడిపేందుకు అనుమతి ఇస్తారు. ఏ దశలో ఫెయిలైనా మళ్లీ పరీక్ష రాయాల్సి ఉంటుంది.

అవగాహన వీడియోలు ఢ మార్పులు:

వీడియోల వీక్షణ: ఆన్‌లైన్ టెస్టులు రాయడానికి ముందు అభ్యర్థులు రహదారి భద్రత, డ్రైవింగ్ మెళకువలు, అతివేగం వల్ల జరిగే నష్టాలపై రవాణాశాఖ రూపొందించిన 2 నుండి 3 గంటల నిడివి గల వీడియోలను చూడాల్సి ఉంటుంది.

వాహన్ సారథి పోర్టల్: ఈ కొత్త నిబంధనలకు అనుగుణంగా త్వరలోనే 'వాహన్ సారథి' అనే పోర్టల్‌లో మార్పులు చేయనున్నారు.

దళారుల నియంత్రణకు బయోమెట్రిక్:

ఇకనుంచి ఏజెంట్ ల జోక్యాన్ని పూర్తిగా తగ్గించే విధంగా చర్యలు చేపట్టనున్నారు అధికారులు. టెస్ట్ ట్రాక్‌ల వద్ద ఏజెంట్లు, దళారుల జోక్యాన్ని అరికట్టడానికి, పరీక్షలు నిర్వహించకుండానే లైసెన్సులు ఇస్తున్నారనే ఆరోపణలకు చెక్ పెట్టడానికి రవాణాశాఖ బయోమెట్రిక్ (వేలిముద్రల) విధానాన్ని తప్పనిసరి చేయనుంది. మరీ ముఖ్యంగా 25 నుండి 30 ఏళ్ల లోపు యువత అజాగ్రత్త, ర్యాష్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా కాపాడటమే ఈ కొత్త విధానం యొక్క ముఖ్య ఉద్దేశంగా అధికారులు చెపుతున్నారు. మరి, ఈ కొత్త నిబంధనలు ఎప్పటినుంచి అమలులోకి రానున్నాయి అనేది చూడాలి.

# రజనీకాంత్ చుట్టూ.. ఐటీ ఉచ్చు...

హైదరాబాద్, జూన్ 29 ఆయన సాంప్రదాయని.. శుద్ధ పూసని టైపు. పైగా తనంత నిజాయితీ కలిగిన జర్నలిస్టు లేడని చెప్పుకుంటాడు. ఇంటర్వ్యూలు చేస్తాడు. అందులో లేకి ప్రశ్నలు అడుగుతాడు. అంతేకాదు, గతంలో ప్రైమ్ టైం లో వార్తలు చదివేవాడు. ఆ తర్వాత అతగాడి వ్యవహారం తెలిసి మేనేజ్మెంట్ కొద్ది రోజులు పక్కన పెట్టింది. కేవలం ఇంటర్వ్యూలకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేసింది. దీంతో అప్పటినుంచి అతడు కేవలం ఇంటర్వ్యూలు మాత్రమే చేస్తాడు. పైగా ప్రశ్నిస్తే శత్రువు అవుతాయేమో.. అయినా పర్వాలేదు ప్రశ్నిస్తూనే ఉంటా అంటూ గొప్ప గొప్ప పతిత్తు కబుర్లు చెబుతుంటాడు. ఇప్పుడు ఈ సుప్రసిద్ధ జర్నలిస్టు కు ఐటీ నోటీసులు వచ్చాయి. ఏకంగా వందల కోట్ల వెనకేసుకున్నాడట. ఒక్కొక్క ఇంటర్వ్యూకు 15 నుంచి 20 లక్షల వరకు వసూలు చేస్తున్నారట. పైగా ఈ విషయం మేనేజ్మెంట్ కి తెలిసి అంతర్గత విచారణ కూడా మొదలుపెట్టిందట. ఇటీవల ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో అతడేకంగా 11 కోట్లు పెట్టి అత్యంత విలాసవంతమైన ప్లాట్ కొనుగోలు చేశాడు. అక్కడితో ఆగిపోలేదు మోకీలా ప్రాంతంలో ఎనిమిది కోట్లతో విల్లా కొనుగోలు చేశాడు. మియాపూర్ ప్రాంతంలో ట్రిబుల్ బెడ్ రూమ్ ప్లాట్ కొనుకున్నాడు. ఇటీవల ఢిల్లీలో ఉన్న తన కుమార్తె వద్దకు వెళ్లి రావడానికి ఏకంగా స్పెషల్ ఫ్లైట్ బుక్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన ఆధారాలు ఐటి శాఖకు తెలియడంతో అతడికి నోటీసులు జారీ అయ్యాయి. ఇక్కడితోనే ఆ జర్నలిస్ట్ సంపాదన వ్యవహారం ఆగిపోలేదు. బెంగళూరులో ఓ రియల్ ఎస్టేట్ కంపెనీలో భారీగా పెట్టుబడులు పెట్టాడు. ఇటీవల ఆ కంపెనీ మీద ఐటి అధికారులు దాడులు చేశాడు. అమరావతిలో అతడు కొనుగోలు చేసిన భూముల ధరలు భారీగా పెరిగిపోయాయి. కృష్ణయ్యపాలెంలో 18 ఎకరాల భూమి కొనుగోలు చేస్తే.. ఇటీవల సిఆర్డిఏ నుంచి తనకు ప్లాట్ రావాలని దరఖాస్తు చేసుకున్నాడు. ఈ విషయాలు తెలియడంతో ఇన్కమ్ టాక్స్ అధికారులు అందరికీ నోటీసులు ఇచ్చారు. అంత

కాదు హైదరాబాద్ రోడ్ నెంబర్ 36 లో నడుస్తున్న ఓ పబ్ లో ఇతడికి వాటా ఉంది. విశాఖపట్నంలో కూడా ఒక పబ్ ఉంది. గతంలో ఓ ప్రభుత్వం ఈయనకు భారీగా డబ్బు ఇచ్చింది. ఆ డబ్బులు మొత్తం క్యాష్ రూపంలో తీసుకున్నాడు. హైదరాబాద్ నగరంలో ఉన్న అన్ని డిజిటల్ ప్లాట్ ఫామ్ లు ఒక పార్టీకి అనుకూలంగా పనిచేసే విధంగా ఒప్పందం కుదిరించాడు. అయితే ఆ ప్రభుత్వం అధికారంలోకి రాకపోవడంతో.. ఆ డిజిటల్ ప్లాట్ఫామ్ నిర్వాహకులు ఇతడిని ప్రశ్నించారు.. తాను ఇప్పుడు ఆ డబ్బులు ఇప్పించలేనంటూ చేతులు కూడా ఎత్తేశాడు. తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది రాజకీయ నాయకులను ఇటీవల ఇంటర్వ్యూలకు పిలిపించాడు ఇతడు. వారి దగ్గర నుంచి భారీగానే లక్షల్లో వసూలు చేశాడు. అయితే మార్కెటింగ్ సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనలో ఈ విషయం తెలియడంతో మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లారు.. అంతేకాదు తన బినామితో వసూలు చేసిన మొత్తం కూడా మేనేజ్మెంట్ కు తెలియడంతో.. మేనేజ్మెంట్ ఇతడి మీద విచారణ మొదలుపెట్టింది. అటు ఏపీలో.. ఇటు తెలంగాణలో అనుకూలమైన ప్రభుత్వాలు లేకపోవడంతో.. ఈ సుద్దపూస జర్నలిస్ట్ పరిస్థితి సంకట స్థితిలో పడింది. చూడాలి మరి ఈసారి పోస్ట్ ఉంటుందా.. ఊడుతుందా..

## తెలంగాణ వ్యాప్తంగా ఓటర్ల సవరణ ప్రక్రియ జరుగుతుంది మంత్రి పొన్నం



హైదరాబాద్ రాష్ట్రంలో ఓటర్ల సవరణ ప్రక్రియ జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ బీఎల్వోలు లు ఇచ్చే ఎన్యూమరేషన్ ఫారం నింపాలి..మీ ఓటు లిస్ట్ లో గల్లంతు కాకుండా చూసుకోవాలి . 2002,2025 ఓటరు జాబితా కి అనుగుణంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో 60 వేల ఓట్లు తటస్థంగా ఉన్నాయి.. రాష్ట్రంలో దాదాపు కోటి ఓట్లు తటస్థంగా ఉన్నాయి ..తటస్థంగా ఉంటే ఓట్లు పోయినట్టు కాదు .. మనం ఫారం నింపి ప్రూఫ్స్ చూపెట్టి ఓట్లు పోకుండా చూసుకోవాలి . ప్రతి ఒక్కరి ఫారం నింపాలి.. జూలై 31 న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వస్తుంది. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా పోకుండా బీఎల్ఏ, బీఎల్వో లు జాగ్రత్తగవుండాలని అన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు మన ఆయుధం ఒక ఓటు కూడా పోకుండా జాగ్రత్త వ్యవహరించాలి. బీఎల్ఏ, బీఎల్వో లు ఓటరు సవరణ ప్రక్రియ పై అవగాహన కల్పిస్తున్నారని అన్నారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ



యాదాద్రి థర్మల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఇంజనీర్లు, ఉద్యోగులు చేపట్టారు. నల్లబ్యాడ్జీలతో నిరసనకు దిగారు. యాష్ హ్యాండ్లింగ్, బొగ్గు హ్యాండ్లింగ్ టెండర్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ప్రైవేటీకరణ జరిగితే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విధులు బంద్ చేస్తామని యాజమాన్యానికి అల్టిమేటం ఇచ్చారు.

## రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు మంత్రి పొన్నం

హైదరాబాద్ తెలంగాణ లో సమృద్ధి వర్షాలు పడి రైతులతో పాడి పంటలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆ భూమాత ను ప్రార్థిస్తూ కూరెళ్ల గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా వ్యవసాయ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

మనం జరుపుకుంటున్న ఏరువాక పౌర్ణమి తెలంగాణ రైతాంగ సంస్కృతికి ప్రతీక రైతు కొత్త వ్యవసాయ పనులను ప్రారంభిస్తూ, భూమాతకు, ప్రకృతికి నమస్కరించి మంచి పంటలు పండాలని కోరుకునే పవిత్రమైన రోజు ఇది. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మన పెద్దలు చెప్పారు. ఆ అన్నాన్ని పండించే రైతే ఈ దేశానికి వెన్నెముక. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం సాగునీటి వసతుల మెరుగుదల, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది. ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులందరూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలి. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలి. నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రకృతి అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలి. ఈ పవిత్రమైన రోజున భూమాత ఆశీర్వాదంతో ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉండాలి ఈ ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని హామీ ఇస్తున్నాను. ఈరోజు ఏరువాక పౌర్ణమి వ్యవసాయ పనులు ప్రారంభించే రోజు రాష్ట్రంలో సమృద్ధి వర్షాలు పడి పాడి పంటలు పండాలి ఆర్థికంగా మంచి రాబడి రావాలి . రైతే దేశానికి వెన్నెముక..ఈ సీజన్ లో అన్ని పంటలు క్రిమి కీటకాలు లేకుండా ఆర్థికంగా మంచి రాబడి వచ్చేలా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## జీడిమెట్లలో రోడ్డు ప్రమాదం.. డివైడర్ను ఢీకొట్టిన డీసీఎం డ్రైవర్ కు తీవ్ర గాయాలు

మేడ్చల్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడిమెట్ల వద్ద భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. కొంపల్లి నుంచి సుచిత్ర వైపు వెళ్తున్న డీసీఎం వాహనం అదుపుతప్పి డివైడర్ను, అనంతరం పక్కనే వెళ్తున్న ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులోని 10 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడగా.. డీసీఎం డ్రైవర్కు తీవ్ర గాయాలయ్యాయి.

## బకాయిలు చెల్లించలేదంటూ ప్రభుత్వ పాఠశాలకు తాళం

ఖమ్మం రూరల్ దానవాయిగూడెం పాఠశాలకు సంబంధించి బకాయిలు ప్రభుత్వం చెల్లించలేదని కాంట్రాక్టర్ అయోధ్య స్కూలు కు తాళం వేసాడు. మన ఊరు?మనబడి పనులకు బిల్లులు చెల్లించలేదని ఆరోపించాడు. కుటుంబంతో కలిసి పాఠశాల వద్ద బైఠాయించి నిరసన తెలిపాడు. అప్పుల ఊబిలో కూరుకుపోయానని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసాడు.

## కామ్రేడ్ మాదిరెడ్డి భాస్కర్ రావు 35 వర్ధంతి జయప్రదం చేయండి : ఏఐటియుసి నేత రంగు శ్రీను



**పెద్దపల్లి/గోదావరిఖని, జూన్ 29, ప్రజాబలం ప్రతినిధి:** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మాజీ ఉప ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ మాదిరెడ్డి భాస్కర్ రావు 35 వర్ధంతి సందర్భంగా జూన్ 30న సాయంత్రం 4 గంటలకు గోదావరిఖని జి.ఎం.ఆర్జీ వన్ ఆఫీస్ జంక్షన్ వద్ద ఉన్న భాస్కర్ రావు విగ్రహం వద్ద పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. అలాగే స్థానిక భాస్కర్ రావు భవన్ లో జరిగే స్మారక సభలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను కోరారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి : జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి



**పెద్దపల్లి, జూన్ 29, ప్రజాబలం ప్రతినిధి:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన షమీమ్ సుల్తాన తనకు ఇంటి స్థలం కరీంనగర్ లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు కరీంనగర్లో మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హోసింగ్ కు రాస్తూ పరిశీలించాలని డిఆర్ఓ తెలిపారు. రామగుండం జై భీమ్ నగర్ కు చెందిన గూపాల స్వామి తాను పక్షవాతంతో బాధపడుతున్నానని తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని ఎంబీఏ చదువు పూర్తి చేశానని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ధర్మారం మండలం మేడారం గ్రామానికి చెందిన సాన కొమురయ్య అంగన్వాడి టీచర్ గా పని చేస్తున్న కుటుంబం నుంచి అక్రమంగా దివ్యాంగుల పెన్షన్, వితంతు పెన్షన్ పొందుతున్న వారిపై చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ డి.విభాగ పర్యవేక్షకులు ఈశ్వర ప్రసాద్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని కలుస్తానన్న మర్పల్లి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కాశీనాథ్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 29 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కాశీనాథ్ ఎస్టీలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి నిధుల గురించి త్వరలో వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని కలుస్తానని ఒక ప్రకటనలో తెలిపారు,

## పట్లూర్ జిపి లో పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పరశురాం




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 29 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ జిపిలో 0టు.5 ఇయర్స్ పిల్లలకు పోలియో చుక్కలకార్యక్రమంలో పాల్గొని పోలియో చుక్కలు వేస్తున్న గ్రామ సర్పంచ్ పరశురాం చిన్నారులకు పోలియో చుక్కలు వేద్దాం అంగవైకల్యం అనే మహమ్మారిని మన దేశం నుంచి పారదళదాం కాబట్టి ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు వారికి అనుకూల మైన స్థలంలో స్కూల్లో గాని బస్టాండ్ లో గాని ఆసుపత్రిలో గాని ఎక్కడ అయినా సరే పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఈనాటి చిన్నారులే రేపటి భావి భారత పౌరులని మనమందరము పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని అందరూ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్లూరు గ్రామ సర్పంచ్ పరశురాం తెలిపారు

## క్రైమ్ ఫ్రీ డివిజన్ల ఏర్పాటుకు కృషి చేయాలి : డీసీపీ బి.రామ్ రెడ్డి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీలు చేసిన డీసీపీ





**పెద్దపల్లి/గోదావరిఖని, జూన్ 29, ప్రజాబలం ప్రతినిధి:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ డీసీపీ బి. రామ్‌రెడ్డి వార్షిక తనిఖీల్లో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డీసీపీకి గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐలు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.

అనంతరం పోలీస్ సిబ్బందితో పరేడ్ నిర్వహించి,వారి స్క్వాడ్ డ్రిల్, నీట్ టర్న్అవుట్‌ను పరిశీలించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు ప్రకటించారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పనితీరు, విధుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన సమస్యలు, నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కార స్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని తగిన సూచనలు చేశారు. అనంతరం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 35 డివిజన్లకు నియమితులైన డివిజన్ పోలీస్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి విధులు, బాధ్యతలపై పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ప్రతి డివిజన్ పోలీస్ ఆఫీసర్ తన పరిధిలో ఆస్తి సంబంధిత నేరాలు, మహిళలపై నేరాలు,సైబర్ నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి డివిజన్లో నంబర్ ప్లేట్‌లు లేని, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని యువత,పెద్దలు, ప్రజాప్రతినిధులతో కలిసి స్ట్రీట్ కార్నర్ సమావేశాలు, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు నేరాల నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు. అక్రమ వాహనాల వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. డివిజన్ పోలీస్ ఆఫీసర్లు ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి, యువతను గంజాయి, మాదకద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్ మోసాలు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంచేలా అవగాహన కల్పించాలని,వారిని సామాజిక సేవా కార్యక్రమాల వైపు మళ్లించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి డివిజన్‌లోని ముఖ్యమైన వైటల్ ఇన్‌స్టాలేషన్లు, ఆసుపత్రులు, దేవాలయాలు, పెద్ద అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. అలాగే ఆయా సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, నిర్వాహక కమిటీలు, బాధ్యుల పూర్తి వివరాలను సేకరించి, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించేందుకు సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి డివిజన్ పోలీస్ ఆఫీసర్ వారానికి కనీసం రెండు నుంచి మూడు సార్లు తన పరిధిలో పర్యటించి స్థానికులతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి సందర్శనలో ప్రజలతో సమయం గడుపుతూ వారి సమస్యలను తెలుసుకొని, వార్డు అధికారులతో కలిసి నైట్ హార్ట్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో డివిజన్ పెద్దలు, యువతతో చర్చించి స్థానిక సమస్యలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలను గుర్తించి, సంబంధిత ఇన్‌స్పెక్టర్, సెక్టార్ ఎస్ఐలు, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి డివిజన్‌ను క్రైమ్ ఫ్రీ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు ఆస్తి సంబంధిత నేరాలు, సైబర్ నేరాలు, మహిళలపై నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని డీసీపీ స్పష్టం చేశారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని డీసీపీ బి.రామ్‌రెడ్డి సూచించారు.

ఈ తనిఖీల్లో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, అఫ్జలుద్దీన్, ఎస్ఐలు రమేష్, మనోహర్, అనూష పాల్గొన్నారు.

## 13 వేలు బంగారం, 46 వేలు వెండి తగ్గుదల

ముంబై, జూన్ 29, (న్యూస్ పల్స్) భారత విదేశీ మారక నిల్వలను కాపాడుకునేందుకు, చమురు సంక్షోభం వేళ దేశ ఆర్థిక వ్యవస్థను రక్షించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పొదుపు మంత్రం పాటించాలని దేశ ప్రజలకు సూచించారు. మే 10, 2026 రోజున తెలంగాణలో పర్యటన సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ వేదికగా ఏడాది పాటు విచక్షణారహితంగా బంగారం కొనుగోలు చేయవద్దని పిలుపునిచ్చారు. ఆ తర్వాత ప్రభుత్వం ఇంపోర్ట్ డ్యూటీని 15 శాతం వరకు పెంచింది. ఈ చర్యల వల్ల దేశీయ మార్కెట్లో బంగారం, వెండి డిమాండ్ తగ్గింది. అయితే మరి ప్రధాని మోదీ పిలుపు తర్వాత దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు తగ్గాయి. ప్రధాని మోదీ పిలుపు తర్వాత దేశీయ మార్కెట్లో బంగారం కొనుగోళ్లు భారీగానే తగ్గాయి. ప్రభుత్వం దిగుమతి సుంకాలు పెంచడం సైతం అందుకు ఓ కారణమైంది. దీంతో మే 10వ తేదీ నుంచి ఇప్పటి వరకు చూసుకుంటే 10 గ్రాముల బంగారం ధర రూ.13000 పైన దిగివచ్చింది. అలాగే కిలో వెండి రేటు చూస్తే రూ.46 వేల వరకు తగ్గింది. మే 10, 2026 రోజున ప్రధాని మోదీ పిలుపు ఇచ్చిన రోజున 24 క్యారెట్ల బంగారం రేటు రూ.1,53,150 వద్ద ఉంది. అలాగే కిలో వెండి రేటు చూస్తే రూ.2,62,350 వద్ద ఉంది.

# వర్షాల నేపథ్యంలో రైతు ఆశీర్వాద సభ వాయిదా..

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**రైతు భరోసా పంపిణీ అనంతరం ఘనంగా రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తాం..**

**రైతు సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం..**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్29 ప్రజాబలం:**ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ, ప్రజా కార్యక్రమాలను మెచ్చి వరణ దేవుడు కరుణించాడని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈనెల 30న చింతకాని మండలం జగన్నాథపురం లో నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ సభా ప్రాంగణాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి డిప్యూటీ సీఎం సోమవారం పరిశీలించారు.

అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మీడియాతో మాట్లాడాతూ వాతావరణ పరిస్థితులు, వర్షాల కారణంగా ఈ నెల 30న ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్, జగన్నాథపురం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హజరవనున్న రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సభా ప్రాంగణం పూర్తిగా బురదమయంగా మారిందని, ప్రస్తుత పరిస్థితుల్లో లక్షలాది మంది రైతుల సమక్షంలో సభ నిర్వహించడం సాధ్యం కాదని తెలిపారు.

రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రైతుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని సభను వాయిదా వేస్తోందని పేర్కొన్నారు. తొలుత ప్రారంభోత్సవ సభగా నిర్వహించాలని భావించిన ఈ కార్యక్రమాన్ని, ఇప్పుడు రైతు భరోసా పంపిణీ పూర్తయిన అనంతరం మరింత వైభవంగా 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు వేడుకగా నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

వాతావరణ శాఖ నివేదికల ప్రకారం జిల్లాలో జూలై 3 లేదా 4వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరో వారం రోజుల వాతావరణ పరిస్థితులను సమీక్షించి, పరిస్థితులు అనుకూలిస్తే జూలై 6, 7 లేదా 8వ తేదీల్లో సభ నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతులు, ప్రజలు ఈ సభపై విశేష ఆసక్తి చూపుతున్నారని, వాతావరణం అనుకూలించిన వెంటనే నిర్వహించే రైతు ఆశీర్వాద సభ ప్రజలు ఊహించని స్థాయిలో విజయవంతం అవుతుందని డిప్యూటీ సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్షాల కారణంగా చింతకాని మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేసినట్లు తెలిపారు. రైతుల భద్రత, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

వర్షం అడ్డొచ్చినా రైతు సంక్షేమం ఆగదని, రైతు భరోసా నిధుల విడుదలకు సీఎం సిద్ధంగా ఉన్నారని,

మంగళవారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం నిధులను విడుదల చేస్తారని మంత్రి వెల్లడించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసే ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.

రైతు భరోసా, రుణమాఫీ అంశాలపై ప్రతిపక్ష నాయకులు అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రైతు బంధు కింద రూ. 72 వేల కోట్లు అందించగా, ప్రజా ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలోనే రైతు భరోసా ద్వారా రూ. 36 వేల కోట్ల సాయం అందించిందని అన్నారు.

యూరియా పంపిణీ కోసం రూపొందించిన యాప్ ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందుతూ ఉన్నాయని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల పంటలను మద్దతు



ధరకు కొనుగోలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. వానాకాలం సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని, ఈ పాలనలో తెలంగాణలో రైతు రాజ్యం సాకారమై దేశానికే మార్గదర్శకంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, డిఆర్డీవో శ్రీరామ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతే సహకార బ్యాంకుల ప్రగతికి పునాది...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కల్లూరులో పరిపాలన, మౌళిక వసతుల కేంద్రాలను తీర్చిదిద్దుతాం..**

**రైతు బలపడితేనే బ్యాంకింగ్ వ్యవస్థ మరింత బలోపేతం..**

**సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు తీసుకొస్తాం..**

**కల్లూరులో ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) బ్రాంచి నూతన భవనాన్ని ప్రారంభోత్సవం చేసిన మంత్రి..**





**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్29 ప్రజాబలం:**సహకార బ్యాంకులు రైతులకు, గ్రామీణ ప్రజలందరికీ ఆర్థిక పరంగా అండగా నిలుస్తూ, పొదుపు, రుణాలు, ఇతర బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందిస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు పట్టణంలో సోమవారం ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) కల్లూరు బ్రాంచ్ నూతన భవనాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రైతులకు మరింత చేరువలో, సౌకర్యవంతమైన బ్యాంకింగ్ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో కల్లూరులో నూతన భవనంలో డీసీసీబీ శాఖను ప్రారంభించామని తెలిపారు. రైతు సుభిక్షంగా ఉంటేనే సహకార బ్యాంకులు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. రైతుల ఆదాయం పెరిగి, వారు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినప్పుడు బ్యాంకింగ్ వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, తద్వారా మరింత మంది రైతులకు రుణాలు అందించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

కల్లూరు బ్రాంచ్ ఆర్థికంగా బలమైన శాఖగా ఎదగడానికి వ్యాపారవేత్తలు, ప్రజలు తమ డిపాజిట్లను సహకార బ్యాంకులోనే ఉంచేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. బ్యాంకు బలోపేతమైతే స్థానిక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని పేర్కొన్న మంత్రి, ప్రజలు తనపై ఉంచిన విశ్వాసంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం లభించిందన్నారు. కల్లూరుకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేస్తూ, త్వరలో ఇంటిగ్రేటెడ్ సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఆధునిక పరిపాలనా సముదాయాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని వెల్లడించారు.

కల్లూరు మండలంలో సాగునీరు, తాగునీరు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, మౌళిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు. గతంలో మండల కార్యాలయాలు, కళాశాల భవనాలు, నీటి పథకాలు, లిఫ్ట్ ఇరిగేషన్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

వేంసూరులో నిర్మాణంలో ఉన్న పామాయిల్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభమైతే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి తెలిపారు. ఖమ్మం--అశ్వారావుపేట పాత రహదారిని నాలుగు లైన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు. అలాగే గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి ఎగ్జిట్, ఇతర మౌళిక వసతుల కల్పనకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మంచి పేరును మరింత పెంచేలా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏ అవకాశం వచ్చినా ముందుగా సత్తుపల్లి నియోజకవర్గానికి తీసుకురావడానికి కట్టుబడి ఉంటానని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యేమట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, డిసిసిబి బ్యాంక్ ప్రయివేట్ బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకే ఋణాలందిస్తున్నట్లు తెలిపారు. రైతులు సకాలంలో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించాలన్నారు. రైతులకు ఎన్ని రకాల రుణాలు వస్తాయో అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ గంగాధర్, ఏసీపీ వసుంధర యాదవ్, బ్యాంక్ సిఇఓ ఎన్. వెంకట ఆదిత్య, డిజిఎం ఎం. సర్వేశ్వర రావు, ఎజిఎం బి. చందర్ రావు, మేనేజర్ ఎం. అనిత, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బాగం నీరజ, కల్లూరు మునిసిపల్ చైర్మన్ ఎం. మోహన్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమించాలి

**ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు దండి సురేష్**

**విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలి**

**ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్29 ప్రజాబలం:**నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమించాలనిఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు దండి సురేష్ పిలుపునిచ్చారు స్థానిక ఖమ్మం సోమవారం నాడు గిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం

జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో

సురేష్ మాట్లాడుతూ నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శిటిలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని ఆయన అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని అయన ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని అయన పేర్కొన్నారు.

ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు జిల్లా నిర్మాణ బాధ్యులు రావి శివరామకృష్ణ మాట్లాడుతూ.

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని తక్షణమే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై నేపథ్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం దొంద వైఖరిని ప్రదర్శిస్తుందన్నారు రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ, గురుకులాలలో సమస్యలు తో విలయతాండం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి




పట్టనట్లుగా వ్యవహరిస్తుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ గురుకులాలలో కనీస వసతి సౌకర్యాలు కల్పించకపోతే ఆందోళన నిర్వహిస్తామని , విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా 27వ మహాసభలు ఆగస్టు 20-21 తేదీల్లో సత్తుపల్లి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ. జిల్లా సహాయ

కార్యదర్శిలు షేక్ నాగుల్ మీర మనోజ్ ఆకాష్ సాయి తదితరులు పాల్గొన్నారు..

## అప్పన్నను దర్శించుకున్న హోం మంత్రి అనిత



విశాఖపట్నం హోంమంత్రి అనిత సోమవారం నాడు సింహాచలం అప్పన్న స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేపారు ఆమెకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు,. కప్పస్తంభం ఆలింగనం స్వామివారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేసారు. తరువాత స్వామివారి ప్రసాదాన్ని మంత్రి అనితకు అందజేసారు. అప్పన్న స్వామి సన్నిధిలో శివాలయంలో మంత్రి పూజలు చేసారు.

# వి ఆర్ 4 సహయోగ్ ట్రస్ట్ ద్వారా సత్యనారాయణ స్వామి వ్రతము



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధివి ఆర్ 4 సహయోగ్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పూజా సామగ్రి సమకూరుస్తూ పౌర్ణిమ సోమవారం రోజున సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతము అలకాపూర్ లో గల తుల్జారామ్ భాగ్ ఆలయములో పూజరి మండువ మధుసూదన్ శర్మచే వినూత్న రీతిలో గణపతి పూజ, అమ్మవారి కుంకుమార్చన, ప్రీతి పాత్రమైన ధాన్యాలతో నవగ్రహ, అస్టదిక్పాల పూజలు, సత్యనారాయణ వ్రతం జరుప బడెను. పూజనంతరము పూజలో పాల్గొన్న భక్తులతో పాటు ఆలయానికి విచ్చేసిన వారందరికీ విఘ్నేశ్ మహారాజ్ మార్గదర్శనంలో అన్నప్రసాద వితరణ జరుప బడీనధని మేనేజింగ్ ట్రస్టీ అందే లక్ష్మణ్ రావు తెలిపారు. ఇట్టి శుభ తరుణంలో ట్రస్ట్ సభ్యులు సుమనలిని, హరీ హారనాథ రెడ్డి, నూకల మంజూ, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ పై అవగాహన కల్పించిన కాంగ్రెస్ నాయకుడు కరిపే శంకర్ వంజరి



భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియ ఉప్పల్ నియోజకవర్గంలో ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా వెంకట్ రెడ్డి నగర్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కరిపె శంకర్ వంజరి పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు ఫారాలను తప్పులు లేకుండా పూర్తి చేసి, తమ ఓటు హక్కును కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా, జిల్లా కార్యదర్శి బాలయ్య బాబు, శ్రీనివాస్ చారీ, Ex- NSUI గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కరిపే పవన్ కుమార్ వంజరి, సంతోష్, నవీన్, అశోక్, నవీన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎంజీ రాములు



జహీరాబాద్, జూన్ 29 ప్రజాబలం ప్రతినిధి: ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ మండలంలోని శేఖపూర్ గ్రామంలో 258, 259, 260, 261 పోలింగ్ బూత్‌లలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంజీ రాములు సోమవారం సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులతో, బూత్ లెవల్ ఏజెంట్లతో కలిసి ఇంటింటికీ నిర్వహిస్తున్న ఓటరు వివరాల ధృవీకరణ ప్రక్రియను సమీక్షించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు చేసుకోవాలని సూచించారు.

ప్రజలందరూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఎంజీ రాములు పిలుపునిచ్చారు. పారదర్శకంగా, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడంలో బిఎల్ఓ ల సేవలు కీలకమని ఆయన ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జాకిర్ పటేల్, అలెగ్జాండర్, మాజీ ఎంపీటీసీ నాయరణ గౌడ్, ఆరిఫ్ భాయ్, బీఎల్ఏలు కుర్షిత్ భాయ్, షేక్ అలీ, దస్తగిరి, తులజారామ్, చోటుమియా, అజిమా , రహీమ్, ముస్సా, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గాయత్రి మరణం వెనుకున్న రహస్యం బయటపడాలి హోం మంత్రి అనిత

విశాఖ ముస్సోరీ లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన రాధా గాయత్రి తల్లిదండ్రులు హోంమంత్రి అనితను కలిసారు. తన కూతురు మరణం, అల్లుడు శ్రీ చరణ్ ప్రవర్తన పై అనుమానాలను సుధాకర్, సత్యవతి హోం మంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కావాలని తల్లిదండ్రులు కోరారు. ఇప్పటికే అక్కడి పోలీసులతో ఇంచార్జ్ జాయింట్ సీపీ మాట్లాడి కేసు పై వివరాలు తీసుకున్నారని హోంమంత్రి వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని రాధా గాయత్రి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు.హోంమంత్రి మాట్లాడుతూ రాధా గాయత్రీ కుటుంబ సభ్యులు కలిశారు.తల్లిదండ్రుల బాధ వర్ణరహితం. రాధా గాయత్రి మరణం పై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉత్తరాఖండ్ డీజీపీతో మాట్లాడమని ఏపీ డిజిపికి చెప్పారు. రాధా గాయత్రి మరణం పై కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గాయత్రి మరణం వెనుకున్న రహస్యం బయటపడాలి.నిందితుడికి కఠిన శిక్ష పడాలి.

## దివ్యాంగుల సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రం అందజేత... దివ్యాంగుల జిల్లాఅధ్యక్షులునారందాస్ శ్రీశైలం...



నాగర్‌నాగర్ కర్నూల్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి: కర్నూల్ జిల్లా వికలాంగుల పలు సమస్యలు మరియు జిల్లాలోని దివ్యాంగుల కమిటీ హాల్ నిర్మాణం కు కొరకు సోమవారం నాడు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వికలాంగుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు నారం దాస్ శ్రీశైలం కలెక్టర్ కు వినతి పత్రంను అందజేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని నిరుద్యోగ వికలాంగుల సమస్యలు పరిష్కరించుటకు మరియు వారి వినతులను వినుటకు నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జూలై నెల 14న దివ్యాంగుల సమస్యల గురించి సమావేశాన్ని నిర్వహించి దివ్యాంగులతో వినతిపత్రములు స్వీకరిస్తానని, వికలాంగుల సమావేశంలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు, నాగర్ కర్నూల్ మండల అధ్యక్షులు మంతటి శేఖర్, తాడూరు మండల అధ్యక్షులు కొప్పునూరు సైదులు, బిజినపల్లి మండలాధ్యక్షులు ఎద్దుల వెంకటస్వామి మరియు షేరీ కాశన్న, కృష్ణాజి, వడ్డేమాన్ రాజేష్, రామ్మోహన్, నరేష్, అంజి రెడ్డి, ఆంజనేయులు తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

## పూసర్ లో విత్తనం పండగను ఘనంగా నిర్వహించిన ప్రజలు



ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 29ములుగు జిల్లా :వాజేడు మండలంలోని పూసుర్ గ్రామ పంచాయితీలో సర్పంచ్ దబ్బకట్ల.సుమన్ ఆధ్వర్యంలో విత్తనాల పండగను నిర్వహించారు ఆదివాసీ గిరిజన బహుజన ప్రజలు ఆదివాసీ సాంప్రదాయ పద్దతిలో భాగంగా గ్రామంలోని ప్రజలు ప్రతి సంవత్సరం తొలకరి చినుకులు(వర్షం)రాగానే విత్తనాల పండగ చేసిన అనంతరమే గ్రామంలోని ప్రజలు వారివారి వ్యవసాయ భూమిలో విత్తనాలు విత్తుకోవాలి అనేది అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ గ్రామ పెద్దలు విత్తనాల పండగను నిర్వహించుకోవటం జరిగింది ఈయొక్క విత్తనాల పండగ నిర్వహణను పరిశీలించుటకు హైదరాబాద్ గీతం యూనివర్సిటీ నుండి మైథిలి అనే పరిశోధకులు ఆదివాసీ పండగలు సంస్కృతి సాంప్రదాయాల పై పరిశోధన చేస్తున్న మైథిలి ముఖ్యఅతిథిగా రావాటం జరిగింది ఈయొక్క విత్తనాల పండగ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్లబోయిన.లింగయ్య,కొప్పుల.ఎల్లరయ్య,వాసం. పెంటయ్య,తొలెం.ముత్తయ్య(పటేల్),జాడి.మల్లయ్య,జనగం.కేశవరావు, యాలం.నాగేందర్, వాసం.హరికృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు

## సీసీ రోడ్ల పనులకు ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్, జూన్ 29 ప్రజాబలం ప్రతినిధి: జహీరాబాద్ మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను శాసనసభ్యులు మాణిక్ రావు ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణతో కలిసి గ్రామాల్లో శంకుస్థాపనలు నిర్వహించారు.

మండలంలోని మొత్తం 9 గ్రామాలకు ఒక్కో గ్రామానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.45 లక్షల నిధులు మంజూరు చేయించగా, తొలి విడతలో అల్గోల్, హుగ్గెల్లి, బుచినెల్లి, శేఖపూర్ తాండా, బూర్దిపాడ్ గ్రామాల్లో మొత్తం రూ.25 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ, గ్రామాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు తొలగించి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మచ్చేందర్, రాజు, చెక్మొద్దీన్, రాథోడ్ భీంరావు నాయక్, గోవర్ధన్ రెడ్డి, అరుణ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరూ రాథోడ్, నాయకులు చిన్న రెడ్డి, సయీద్, పర్వేజ్ పటేల్, శ్రీకాంత్, సోషల్ మీడియా విజయ్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్, జూన్ 29 : సమాచార పౌరసంబంధాలశాఖలో క్రియేటివ్ డైరెక్టర్ గా నియమితులైన రాజు కొండా సోమవారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం సమాచారశాఖలో ఆయన సేవలను వినియోగించుకునేందుకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మూడేళ్ల పాటు ప్రభుత్వానికి సేవలు అందించనున్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈ భారం ఎవరికి శాపం

**విద్యార్థులను మించిన బరువు ల పుస్తకాల సంచి**

**బట్టి చదువుకు శ్రీకారం చుట్టిన ప్రైవేట్ విద్యాసంస్థలు**

**పుస్తకాల ధరల నియంత్రణలో అధికారుల వైఫల్యం**

**విద్యాసంస్థల ఆదాయం కోసం అవసరంలేని వర్క్ బుక్ లు**

**రాజకీయ ఒత్తిడా లేక మామూళ్లమత్తు**





**చంద్రుగొండ ప్రజాబలం ప్రతినిధి జూన్ 29:**-తల్లి ఒడిలో ఉంటూ తల్లి చెబుతున్న కబుర్లు వింటూ పెరగాల్సిన బాల్యం నేడు ప్రయివేటు కార్పొరేట్ విద్యాసంస్థలు బందీ అవుతుంది.విద్యా సంస్థల్లో ఎల్ కేజీ విద్యకు 5 కె జీల పుస్తకాల బరువును మోస్తూ ఉదయం పూట పాఠశాల కు పరుగులు పెడుతున్నారు. ఉదయం ఎనిమిది అయిందంటే.. విద్యార్థులు పుస్తకాల బ్యాగు భుజాన వేసుకుని భారంగా నడవడం చూస్తుంటాం. మెడ వంగిపోతు, భారంగా ఉండడం వల్ల ఇది పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తల్లింద్రులలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . పుస్తకాల సంచిని మెడలో వేసుకొని పిల్లలు నానా అవస్థలు పడుతుంటారు. పిల్లల శరీర బరువులో బ్యాగు బరువు 10 శాతం మించొద్దు, అనే విషయమై విద్యా వేత్తలు అనేక సార్లు ప్రభుత్వం నియమించిన విద్యా కమిటీలు ఆ మేరకు ప్రతిపాదనలు చేసిన అమలు చేయడంలో జాప్యం జరుగుతుంది . దీనిపై నిర్దిష్ట ప్రయత్నాలు జరగడంలేదని విద్యా నిపుణులు. పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం సాధారణంగా నుంచి 10 తరగతి చదివే ఆరోగ్య కరమైన చిన్నారి బరువు 25 నుంచి 35 కేజీ లు ఉంటుంది. కార్పొరేట్ పాఠశాలల్లో చదుపుతున్న పిల్లలు 10 నుంచి 15 కేజీల బరువున్న పుస్తకాల బ్యాగులను మోసుకుంటూ వెళుతున్నారు. నిబంధనల ప్రకారం 1 తరగతి విద్యార్థి తరగతి 2 వతరగతి విద్యార్థి 1.5 కెజీలు లు 3,4 తరగతి పిల్లలు 2.3 కేజీలు 5వ తరగతి 4కేజీ లు 6వ, 7వ 8 వ తరగతి 4.5 కేజీలు, 9,10 తరగతుల పిల్లలు 5 కేజీలు మాత్రమే బరువు మోయాలి. ఈ నిబంధనలకు భిన్నంగా రెట్టింపు కన్న ఎక్కువ మోస్తున్నారు. దీంతో వారికి అనారోగ్య సమస్యలు తలెత్తుతు న్నాయి. ఆయా స్కూల్ బ్యాగులను మోస్తున్న విద్యార్థులు చిన్న వయసులోనే నడుము, మోకాల్లు నొప్పులు, ఇతర సమస్యలతో బాధ పడుతున్నట్లు తల్లి దండ్రులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్కూలు బ్యాగుల బరువును తగ్గించాలని బావించిన ప్రభుత్వం గతంలో ఆయా పాఠశాలల యాజమాన్యాలకు పలు మార్గదర్శకాలు జారీ చేసింది కానీ వీటిని అమలుచేయాల్సిన

**తనిఖీలు మర్చిపోయిన అధికారులు**

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలు ఉన్నాయి. లక్షల మంది పైగా విద్యార్థులు చదువుతున్నా రు. అధిక బరువు లు పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంపై తీవ్ర ప్ర

భావం చూపుతుందని వివిధ సంస్థల, విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంటే ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లలోనే పుస్తకాల బరువు అధికంగా ఉంటుంది. డైలీ వర్క్ షీట్ కోసం ప్రత్యేకంగా వేరువేరు నోట్ బుక్కులు ప్రతిరోజూ తెప్పిస్తున్నారు. ఇంటికి తీసుకెళ్లాల్సిన అవసరం లేని పుస్తకాలు, నోటీబుక్ లను భద్ర పర్చుకునేందుకు తరగతి గదుల్లో అల్మారాలు, రాక్ లను ఏర్పాటు చేస్తే విద్యార్థు లకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. కానీ ఏ ఒక్క పాఠశాలలో నూ ఈ ఏర్పాట్లు లేవు. కొన్ని పాఠశాలలు బహుళ అంతస్తుల భవనాల్లో ఉండటంతో మోత బరువుతో మెట్లు ఎక్కు తున్న విద్యార్థులు వెన్నుముక,మోకాళ్ల నొప్పులతో సతమత మవుతున్నారు. శక్తికి మించి బరువు మోయడంతో వారి ఎదుగుదలపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది.

**విద్యాహక్కు చట్టానికి తూట్లు**

విద్యా హక్కు చట్టాన్ని పక్కన పెట్టి జిల్లా లోని పలు ప్రయివేటు విద్యా సంస్థలు నిబంధనలను విస్మరించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. భారీగా ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల జేబుల కొల్లగొడుతున్నాయి. పుస్తకాలను వారి వద్దనే కొనుగోలు చేయాలని తేల్చి భారీగా ధరలు నిర్ణయించి వసూలు చేస్తు న్నారు. యదేచ్ఛగా అమ్మకాలు జరపడమే కాక నో టుబుక్కులు షూస్, పెన్, పెన్సిల్ ఇలా విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల వస్తువులూ అక్కడే కొనుగోలు చేయాలని స్పష్టం చేస్తున్నాయి. బయట కొనుగోలు చేస్తే తమ స్కూల్ లో చెల్లు బాటు కావని హెచ్చరిస్తున్నారు.

**ప్రైవేట్ లో పుస్తకాల ధరల దోపిడి**

ప్రభుత్వపాఠ శాల లో 1వ తరగతి నుండి 10వ తరగతి వారికి ఉచితంగా, ప్రభుత్వ గుర్తింపు పొందిన (ప్రైవేటు పాఠశా లలకు తరగతుల వారీగా ప్రభుత్వం పుస్తకాల ధరలను నిర్ణయిం చి నది 1వ తరగతి నుండి 10 తరగతి వరకు తెలుగు మీడియం , ఇంగ్లీషు మీడియంకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి ఎక్కువ రేట్లకు అమ్మితే సంబందిత ప్రయివేటు పాఠశాలల యాజమాన్యంపై చర్యలు చేసుకుంటామని అధికారులు చెబుతున్నారు.కానీ ఎక్కడ చర్యలు తీసుకున్న ధాకలు లేవు ఫీజులు, డొనేషన్ పేరుతో భారీగా సొమ్ములు ధోసు కుంటు న్నారు. బస్సు రవాణచార్జీలను కూడ విడిగా వసూలు చేస్తు న్నారు. అవే కాకుండా. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకుమించి 15 నుంచి 30 శాతం అదనంగా పుస్తకాల కోసం వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అవసరం లేకున్నా వర్క్ నోట్ బుక్కులు ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో పుస్తకాలు... నోటు పుస్తకాలతో పాటు అవసరం లేకున్న వారి ఆదాయం కోసం వర్కు బుక్స్ లను అంటగడుతున్నారు. దీంతో ఆటపాటలతో గడపాల్సిన బాల్యం నాలుగు గోడల మధ్య పుస్తకాల బందీ ఖానా అవుతోంది. దీనిపై ప్రభుత్వఅధికారులు చర్యలు ఎందుక తీసుకోలేక పోవడానికి రాజకీయం ఒత్తిడి నా లేకపోతే మాముళ్ల మత్తు హ? అర్థంకానీసందిగ్ధంలో ఉన్నారు.ఇప్పటి కైనఅధికారులు స్పందించి చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు గురించి ప్రభుత్వం అలోచించలని మేధావులు, ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## భారీ వర్షాలు, విపత్తు నిర్వహణ లో ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి.

**వరదల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టాలి.**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలి.**

**జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు.**






**ప్రజాబలం ప్రతినిధి ములుగు జిల్లా జూన్ 29** కలెక్టరేట్సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విపత్తు నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలోని కుటుంబాలను ముందుగానే గుర్తించి వారికి మూడు నెలలకు సరిపడే రేషన్ బియ్యాన్ని జూలై నెలలోనే అందుబాటులో ఉంచాలని, గ్రామాల పరిధిలో ముంపునకు గురయ్యే గృహాలను పంచాయతీ కార్యదర్శులు ముందుగానే గుర్తించి జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, ముందస్తుగా గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

జిల్లాలోని లోతైన లో లెవెల్ కల్వర్టులు, వాగులు, గోదావరి నది పరివాహక ప్రాంతాలు, ప్రమాదకర మార్గాలను ముందుగానే గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాలు కురిసే సమయంలో స్థానిక రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేస్తూ ప్రజలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలని తెలిపారు.

ఆకస్మికంగా నీటి ప్రవాహాలు పెరిగే ప్రాంతాల్లో పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, స్థానిక సంస్థల సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ రవాణాకు అంతరాయం కలగకుండా, ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వరద ముప్పు ఏర్పడే పరిస్థితుల్లో పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించి, అక్కడ తాగునీరు, ఆహారం, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, బ్లీచింగ్, సున్నం, యాంటీ లార్వా మందులు వంటి అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

డీడీఆర్ఎఫ్ బృందాలు మేడారం, ఏటూరు నాగారం ప్రాంతాల్లో సిద్ధంగా ఉండాలని, పడవలు, లైఫ్ జాకెట్లు, నైలాన్ రోప్స్ , ఇతర సహాయక సామగ్రిని అవసరమైన మండల కేంద్రాలలో వికేంద్రీకరణ విధానంలో ముందుగానే అందుబాటులో ఉంచాలని తెలిపారు.

అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ వర్షాకాలంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, పరిస్థితులు ఎదురైన వెంటనే జిల్లా, మండల స్థాయి అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, సమాచార వ్యవస్థ బలోపేతం కోసం ప్రత్యేక కమ్యూనికేషన్ గ్రూపులు ఏర్పాటు చేయాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమంలో పారిశుద్ధ్య చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, జలపాతాలు ఉధృతంగా ప్రవహించే సమయంలో పర్యాటకులను అనుమతించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డి ఆర్ ఓ రవికుమార్, డి.ఎస్.పి రవీందర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల కబ్జాలపై చర్యలు తీసుకోవాలి

### - ఆర్డీవోకు కౌన్సిలర్ నామ స్రవంతి వినతి




**జహీరాబాద్ జూన్ 29 ప్రజాబలం ప్రతినిధి :** ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని కోరుతూ జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ 27వ వార్డు కౌన్సిలర్ నామ స్రవంతి ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. పట్టణంలోని పలు కాలనీలలో ప్రభుత్వ స్థలాలను అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని, వెంటనే వాటిని నిలిపివేసి ప్రభుత్వ భూములను రక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న నాలాలను కూడా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఇటువంటి ఆక్రమణల వల్ల భవిష్యత్తులో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడి వాటిలో ప్రజలకు అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని ఆమె సూచించారు. ముఖ్యంగా జహీరాబాద్ పట్టణంలోని అనేక అంగన్వాడీ కేంద్రాలు ఇప్పటికీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆయా కేంద్రాలకు శాశ్వత సొంత భవనాలు నిర్మించాలని వినతి పత్రంలో కోరారు. ప్రభుత్వ భూములు, నాలాల ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని నామ స్రవంతి ఆర్డీవోను కోరారు.

## మల్లు భట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిసిన మధిర డిపో మేనేజర్



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 29 ప్రజాబలం:**మధిర డిపో మేనేజర్ తడికమళ్ళ దేవరాజు సోమవారం మధిర క్యాంపు కార్యాలయంలో మధిర శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ గౌరవ ఉప ముఖ్యమంత్రికి శాలువా కప్పి ఘనంగా సత్కరించడంతో పాటు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ప్రజా రవాణా రంగం అభివృద్ధికి , టీజీఎస్ఆర్టిసి ద్వారా ప్రజలకు మరింత నాణ్యమైన, సురక్షితమైన మరియు సమర్థవంతమైన రవాణా సేవలను అందించేందుకు మధిర డిపో నిరంతరం కృషి చేస్తుందని డిపో మేనేజర్ పేర్కొన్నారు.

# మహిళా క్రికెట్‌లో ఇది ఒక నూతన శకానికి నాంది





హైదరాబాద్, జూబ్లీ హిల్స్, ఎంఎంసీసీసీ (MMCCC), జూన్ 28, 2026: దేశవ్యాప్తంగా మహిళా క్రికెట్ ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎమర్జింగ్ ఉమెన్స్ క్రికెట్ లీగ్ (EWCL) అధికారిక లోగో ఆవిష్కరణ కార్యక్రమం జూబ్లీ హిల్స్‌లోని ఎంఎంసీసీసీ (MMCCC)లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా లీగ్‌లో పాల్గొననున్న 16 జట్లను అధికారికంగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీచరణ మీడియా మేనేజింగ్ డైరెక్టర్లు బుస్సా శ్రీనివాస్ గుప్తా మరియు శ్రీమతి బుస్సా మాధవి గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈడబ్ల్యూసీఎల్‌కు అధికారిక ఏజెన్సీ భాగస్వామిగా (Official Agency Partner) వ్యవహరిస్తున్న sricharanamedia.in, మహిళా క్రికెట్ రంగంలో అభివృద్ధి చెందుతున్న ప్రతిభకు జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించే ఈ ప్రతిష్ఠాత్మక లీగ్‌తో భాగస్వామ్యం కావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.

2026 ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈడబ్ల్యూసీఎల్, దేశంలోని యువ మహిళా క్రికెటర్లకు తమ ప్రతిభను ప్రదర్శించుకునేందుకు ఒక విశిష్ట వేదికగా నిలవనుంది. మహిళా క్రికెట్‌కు కొత్త దిశను నిర్దేశించే ఈ వినూత్న కార్యక్రమం భవిష్యత్తులో మరెంతో మంది మహిళా క్రీడాకారిణులకు స్ఫూర్తిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా ఈడబ్ల్యూసీఎల్ నిర్వహణ బృందానికి, ఈ మహత్తర కార్యక్రమం విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ బుస్సా శ్రీనివాస్ గుప్తా మరియు శ్రీమతి బుస్సా మాధవి గుప్తా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మహిళా క్రికెట్‌లో ఇది ఒక నూతన శకానికి నాంది పలుకుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజావాణికి(108)ఫిర్యాదులు



**రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:**సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (108) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తో కలిసి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



రెవెన్యూ శాఖ--20, ఇతర శాఖలు --88, మొత్తం దరఖస్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అనంత రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగాపూర్ గ్రామంలో జరుగుతున్న ఓట్ల జాబితా సమగ్రసవరణ ప్రక్రియ(సర్) లో పాల్గొన్న వొడితల ప్రణవ్

**- బిఎల్ఎలు అప్రమత్తంగా ఉండాలి.**

**- ప్రతి బిఎల్ఏ విధిగా బిఎల్ఓతో సర్ కార్యక్రమంలో పాల్గొనాలి..**

**- కొత్త ఓటర్లను జాబితాలో చేర్పించాలని సూచన.**

**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 29** ఓటు జాబితా సవరణ ప్రక్రియ సర్ కార్యక్రమంలో ప్రతి బిఎల్ఏ తప్పనిసరిగా పాల్గొనాలని ప్రతి ఓటు చాలా ముఖ్యం కాబట్టి జాగ్రత్తగా వ్యవహరించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సూచించారు.సోమవారం రోజున హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలో ఇంటింటికి జరుగుతున్న ఓటర్ జాబితా సమగ్ర సర్వేలో కో ఆర్డినేటర్లతో కలిసి ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో





హుజురాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న అన్ని బూత్ లలో బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని,బిఎల్ఓలు ఇచ్చే సెట్ లను జాగ్రత్తగా నింపాలని,కొత్త ఓట్ల నమోదు ప్రక్రియలో అవగాహన కల్పించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఈ సవరణ ప్రక్రియ నిశితంగా పరిశీలిస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరు ఒక్క ఓటు కూడా కోల్పోకుండా,గల్లంతు అవ్వకుండా నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్ ప్రక్రియ కో ఆర్డినేటర్లు,మండల అధ్యక్షుడు,గ్రామ శాఖ అధ్యక్షుడు,గ్రామ శాఖ కో ఆర్డినేటర్లు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అప్పులు తీరుస్తూనే కాంగ్రెస్ పథకాలు అమలు చేస్తున్నాం...

**"తప్పుకుంటూ పోతే మీ పాత చిట్టా బయటపెడతాం!**

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు కౌంటర్ ఇచ్చిన నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టబోయిన ఎమ్మెల్యేకు చుక్కలు చూపించిన నిర్మల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తనదైన శైలిలో పొలిటికల్ హీట్ పెంచారు,సంగారెడ్డి నియోజకవర్గంలో పోతిరెడ్డిపల్లిలో జరిగిన కళ్యాణాలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి ప్రయత్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు నిర్మలా జగ్గారెడ్డి





గట్టి కౌంటర్ ఇచ్చారు. అప్పుల చిట్టాను బయటపెట్టిన నిర్మల:కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తులం బంగారం, మహాలక్ష్మి పథకం ఎప్పుడు ఇస్తారంటూ కాంగ్రెస్ హామీలను ప్రశ్నించారు,దీనిపై ఏమాత్రం తగ్గకుండా నిర్మల జగ్గారెడ్డి అంతే వేగంగా రియాక్ట్ అయ్యారు,గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అపారమైన అప్పులను తీర్చడానికే మాకు ప్రస్తుతం సమయం పడుతోంది" అంటూ గత పాలకుల ఆర్థిక వైఫల్యాలను ఆమె నేరుగా ఎండగట్టారు.పథకాల అమలుపై ధీమా:రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయకుండా ఒక్కొక్కటిగా పథకాలను అమలు చేస్తూ ప్రజలకు విరివిగా చేయూతనిస్తోందని నిర్మలా జగ్గారెడ్డి స్పష్టం చేశారు. మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఎమ్మెల్యేకు వేదికపైనే స్ట్రాంగ్ కౌంటర్:

చివరగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను ఉద్దేశించి నిర్మలమ్మ వేసిన పొలిటికల్ పంచ్ సభలో కాకరేపింది. "ఇలా హామీల గురించి మీరు తప్పుకుంటూ పోతే.. గత పదేళ్ల మీ పాలనలో ఇచ్చిన మోసపూరిత హామీలను మేము కూడా తవ్వాల్సి వస్తుంది.. జాగ్రత్త!" అంటూ నిర్మలా జగ్గారెడ్డి స్పష్టం చేశారు. దీంతో వేదికపై విమర్శలు చేద్దామనుకున్న ఎమ్మెల్యేకు నిర్మలా జగ్గారెడ్డి దెబ్బకు గట్టి సమాధానం లభించినట్లయింది.

## విద్యకు చేయూతనిచ్చే దాతలే సమాజ ప్రగతికి నిజమైన శిల్పులు: గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా





హైదరాబాద్, జూన్ 29, 2026: విద్య కోసం అందించే ఆర్థిక సహాయం కేవలం దానం మాత్రమే కాదని, అది సమాజాన్ని శక్తివంతం చేయడంతో పాటు దేశ భవిష్యత్తుపై చేసే విలువైన పెట్టుబడి అని తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.రాజస్థానీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ (ఆర్‌జీఏ) ఆధ్వర్యంలో లక్డీకాపూల్‌లోని ఎఫ్‌టీసీసీఐ సురానా ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన ఆర్‌జీఏ స్వర్ణ జయంతి శిక్షా న్యాస్ దాతల సన్మాన, అవార్డుల ప్రదాన కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఆరు దశాబ్దాలుగా విద్య, సమాజ సేవ, జాతి నిర్మాణ రంగాల్లో రాజస్థానీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని గవర్నర్ పేర్కొన్నారు. స్వర్ణ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్‌జీఏ స్వర్ణ జయంతి శిక్షా న్యాస్ ద్వారా కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా వేలాది మంది ప్రతిభావంతులైన, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు కోట్ల రూపాయల విలువైన ఉపకార వేతనాలు అందించడం ప్రశంసనీయమన్నారు.సమాజంలోని ఆర్థికంగా బలమైన వర్గాలు నిరుపేద విద్యార్థుల విద్యాభారం పంచుకున్నప్పుడే వేలాది యువత కలలు సాకారమవుతాయని గవర్నర్ అన్నారు.

సేవా కార్యక్రమాల ద్వారా ఆర్‌జీఏ, శిక్షా న్యాస్ దేశ నిర్మాణంలో మరింత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అనంతరం దాతలను సన్మానించిన గవర్నర్, వారి సేవలను అభినందిస్తూ సంస్థకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో విద్యా న్యాస్ చైర్మన్ శ్రీ నందగోపాల్ భట్టడ్, రాజస్థానీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ గోపాల్ దాస్ సారడా తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com